AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 228 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, ఆదివారం 28-09-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,



ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణ షెడ్యూల్ విడుదల



ఇనుము మాయంపై విచారణ: మంత్రి కొల్లు రవీంద్ర

## జగన్‌పై బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు

# చాలా సిగ్గుచేటు



- అసెంబ్లీలో చిరంజీవిని విమర్శిస్తున్నా జనసేన మంత్రులు, ఎమ్మెల్యేలు మౌనంగా ఉన్నారు: దేవినేని అవినాశ్
- బసవతారకం ఆసుపత్రికి జగన్ ఎంతో చేశారన్న అవినాశ్
- జగన్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్

మిగతా 2లో

## ఎస్కేయూ అక్రమాలపై

# విచారణకు కమిటీ

అనంతపురం శ్రీకృష్ణ దేవరాయ యూనివర్సిటీలో 2019-24 నడుమ జరిగిన అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ శాసనసభలో తెలిపారు.

కంప్యూటర్ల కొనుగోలులో దుర్వినియోగం, యూనివర్సిటీ వాహనాలను వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం, నిబంధనలకు విరుద్ధంగా పదోన్నతులు, నియామకాలు, రిక్రూట్‌మెంట్‌లో రూల్స్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకపోవడంపై కమిటీ వేస్తామన్నారు.

వంద రోజుల్లో నివేదిక తెప్పించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శాసనసభ్యులు ఎంఎస్ రాజు, పల్లె సింధూర రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ... పారదర్శకంగా విశ్వవిద్యాలయాలు నడిపించాలనే లక్ష్యంతో ప్రజాప్రభుత్వం ఉందని తెలిపారు.

ఆంధ్రా యూనివర్సిటీలో ఒక విద్యార్థి ఫిట్స్‌తో చనిపోయారని.. దీనిపై కొన్ని విద్యార్థి సంఘాలు ఆందోళన చేయడం సరికాదన్నారు

### సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రండి

### గత నాలుగు రోజులుగా పవన్ కల్యాణ్ కు జ్వరం

### అభిమానులతో కలిసి ఓజీ విజయోత్సవాన్ని జరుపుకోవాలి




అమరావతి: అనంతపురం శ్రీకృష్ణ దేవరాయ యూనివర్సిటీలో 2019-24 నడుమ జరిగిన అక్రమాలపై విచారణ జరిపి

మిగతా 2లో

## భారీ వర్షాలు.. ఏపీ సర్కార్ అప్రమత్తం




- బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది.
- 24 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉండటంతో కలెక్టర్లతో హెూంమంత్రి వంగలపూడి అనిత సమీక్ష నిర్వహించారు.
- ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు సిద్ధంగా ఉండాలని హెూంమంత్రి ఆదేశించారు.

మిగతా 2లో

## జోక్యం చేసుకుంటే దీటుగా బదులిస్తాం

ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధానికి భారత్, చైనాలే నిధులు సమకూరుస్తున్నాయంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై డ్రాగన్ దేశం చైనా విరుచుకుపడింది.



బీజింగ్: ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధానికి భారత్, చైనాలే నిధులు సమకూరుస్తున్నాయంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై డ్రాగన్ దేశం చైనా విరుచుకుపడింది. మిగతా 2లో

## ఐరాసలో నాకు ఘోర అవమానం.. దర్యాప్తు చేయాలి

ఐరాస ప్రధాన కార్యాలయంలో ఎదురైన చేదు అనుభవాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



ఐరాస ప్రధాన కార్యాలయంలో ఎదురైన చేదు అనుభవాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై దర్యాప్తు చేపట్టాలని ఐరాస ప్రధాన కార్యదర్శికి మిగతా 2లో

## ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు సర్కోజీకి ఐదేళ్ల జైలు

ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు నికొలస్ సర్కో జీ(70)కి ఐదేళ్ల జైలు శిక్ష పడింది

ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు నికొలస్ సర్కో జీ(70)కి ఐదేళ్ల జైలు శిక్ష పడింది.



పారిస్: ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు నికొలస్ సర్కో జీ(70)కి ఐదేళ్ల జైలు శిక్ష పడింది. లిబియా నేత దివంగత కల్నల్ గడాఫీ నుంచి అక్రమంగా లక్షలా ది యూరోలను పొందేందుకు నేరపూరిత మిగతా 2లో

ఏపీ

## 'హైదరాబాద్ మెట్రోపై సీఎం రేవంత్ వ్యాఖ్యలు సమంజసం కాదు'




- కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు బీజేపీ ఫోబియా
- ఆధారాలు లేకుండా చిల్లర మాటలు మాట్లాడుతున్నారు : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
- హైదరాబాద్ మెట్రోపై సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు సమంజసం కాదన్నారు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి.

ఢిల్లీ: హైదరాబాద్ మెట్రోపై సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు సమంజసం కాదన్నారు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి. తెలంగాణ ప్రాజెక్టులపై తమ ఆఫీసులో మానటరింగ్ సెల్ ఏర్పాట్లుపై పర్యవేక్షణ చేస్తున్నానని, రీజనల్ రింగ్‌రోడ్డుకు ప్రభుత్వం నుంచి క్లారిఫికేషన్ లేదని కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ రోజు(గురువారం, సెప్టెంబర్ 25) ఢిల్లీలో ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు కిషన్‌రెడ్డి. మిగతా 2లో

## 'మేం కరుణానిధిని

# స్ఫూర్తిగా తీసుకున్నాం.

ఓబీసీలకు 42 శాతం, ఎస్సీ,ఎస్టీలకు 27 శాతం అమలు

చెన్నైలో 'విద్యలో ముందంజలో తమిళనాడు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

తమిళనాడులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో అమలు చేస్తున్న 'సీఎం బ్రేక్‌ఫాస్ట్'పథకం తన హృదయాన్ని తాకిందని, వచ్చే ఏడాది నుంచి తెలంగాణలో కూడా ఈ పథకాన్ని ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

తమిళనాడు ప్రభుత్వ ఆహ్వానం మేరకు చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన 'విద్యలో ముందంజలో తమిళనాడు'కార్యక్రమానికి ఆయన హాజరై ప్రసంగించారు.

అన్నాదురై, కరుణానిధి, కామరాజ్ వంటి గొప్ప యోధులు జన్మించిన రాష్ట్రం తమిళనాడు అని కొనియాడారు.

కరుణానిధి విజన్‌ను స్టాలిన్, ఉదయనిధి అమలుచేస్తున్నారని అభినందించారు.

మా రాష్ట్రంలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీలకు 42 శాతం.. ఎస్సీ, ఎస్టీలకు 27 శాతం.. మొత్తంగా 69 శాతం రిజర్వేషన్లు ఇవ్వబోతున్నాం'అని వెల్లడించారు.

మద్రాస్ స్టేట్ ముఖ్యమంత్రిగా పనిచేసిన కామరాజ్ నాడు తీసుకువచ్చిన విద్యా విధానాన్ని దేశం నేడు అనుసరిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

### తెలంగాణలోనూ సీఎం బ్రేక్‌ఫాస్ట్

### వచ్చే ఏడాది నుంచి పథకం అమలు చేస్తాం: సీఎం రేవంత్

### తమిళనాడులో ఈ పథకం నా హృదయాన్ని తాకింది

### కరుణానిధి స్ఫూర్తితో స్థానిక ఎన్నికల్లో 69 శాతం రిజర్వేషన్లు

హైదరాబాద్: తమిళనాడులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో అమలు చేస్తున్న 'సీఎం బ్రేక్‌ఫాస్ట్'పథకం తన హృదయాన్ని తాకిందని, వచ్చే ఏడాది నుంచి తెలంగాణలో కూడా ఈ పథకాన్ని ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తమిళనాడు ప్రభుత్వ ఆహ్వానం మేరకు చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన 'విద్యలో ముందంజలో తమిళనాడు'కార్యక్రమానికి ఆయన హాజరై ప్రసంగించారు.



అన్నాదురై, కరుణానిధి, కామరాజ్ వంటి గొప్ప యోధులు జన్మించిన రాష్ట్రం తమిళనాడు మిగతా 2లో

## ఆత్మగౌరవ పోరాట పటిమకు నిదర్శనం చాకలి ఐలమ్మ



- బీఆర్ఎస్ సీనియర్ నాయకులతో పార్టీ అధినేత కేసీఆర్ సమావేశమయ్యారు.
- పాలకులు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలను అటు న్యాయస్థానాల్లో ఇటు క్షేత్ర స్థాయిలోనూ పోరాడి గెలవాలనే ప్రజాస్వామిక స్ఫూర్తిని చిట్యాల ఐలమ్మ తెలంగాణ సమాజానికి అందించింది అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు.
- ఎర్రవల్లి నివాసంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, మహమూద్ అలీ, పద్మారావు గౌడ్, సబితా రెడ్డితో భేటీ అయ్యారు.

హైదరాబాద్ : పాలకులు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలను అటు న్యాయస్థానాల్లో ఇటు క్షేత్ర స్థాయిలోనూ పోరాడి గెలవాలనే ప్రజాస్వామిక స్ఫూర్తిని చిట్యాల ఐలమ్మ తెలంగాణ సమాజానికి అందించింది మిగతా 2లో

## జీఎస్టీ సంస్కరణలతో

# ఏపీ ప్రజలకు రూ.8 వేల కోట్ల లబ్ధి

### నాలా చట్టం రద్దు చేస్తూ శాసనసభ నిర్ణయం

నూతనంగా చేపట్టిన జీఎస్టీ సంస్కరణల ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రూ.8 వేల కోట్ల లబ్ధి చేకూరనుందని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.

జీఎస్టీ సవరణ బిల్లును ఆయన శాసనసభలో ప్రవేశపెట్టగా ఆమోదం పొందింది.




అమరావతి: నూతనంగా చేపట్టిన జీఎస్టీ సంస్కరణల ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రూ.8 వేల కోట్ల లబ్ధి చేకూరనుందని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.జీఎస్టీ సవరణ బిల్లును ఆయన శాసనసభలో ప్రవేశపెట్టగా మిగతా 2లో

## బిహార్ నుంచే మోదీ సర్కార్ పతనం



కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పష్టీకరణ

త్వరలో జరగబోయే బిహార్ అసెంబ్లి ఎన్నికలే కేంద్రంలోని మోదీ ప్రభుత్వ అవినీతి పాలన పతనానికి నాంది పలుకుతాయని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు.

బిహార్ సీఎం నితీశ్‌కుమార్‌ను భారంగా భావిస్తున్న బీజేపీ ఆయనను మానసికంగా రిటైర్ చేసిందని చెప్పారు

త్వరలో జరగబోయే బిహార్ అసెంబ్లీ ఎన్నికలే కేంద్రంలోని మిగతా 2లో

## 'బాబూ.. ఇప్పుడు శ్రీవాణి ట్రస్టు

# డబ్బులు మీ ఇంటికి వస్తున్నాయా?'

### శ్రీవాణి ట్రస్ట్ ఆలోచన జగన్‌దే: మాజీ మంత్రి భూమన

శ్రీవాణి ట్రస్ట్ నిధుల పై వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే. గత ప్రభుత్వం వల్లే నిధులు దుర్వినియోగం అయినట్లు కూటమి నాయకులు తీవ్ర విమర్శలు చేస్తున్నారు.

ఈ విమర్శలకు మాజీ మంత్రి భూమన స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.




శ్రీవాణి ట్రస్ట్ నిధుల పై వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే. గత ప్రభుత్వం వల్లే నిధులు దుర్వినియోగం అయినట్లు కూటమి నాయకులు తీవ్ర విమర్శలు చేస్తున్నారు.అయితే ఈ విమర్శలకు మాజీ మంత్రి భూమన స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శ్రీవాణి ట్రస్ట్ ఆలోచన జగన్‌దేనన్నారు. మిగతా 2లో

## జోక్యం చేసుకుంటే దీటుగా బదులిస్తాం

తాము రష్యాతో జరుపుతున్న వాణిజ్యంపై అమెరికా జోక్యం చేసుకుని ఎలాంటి చర్యలైనా చేపడితే దానికి దీటుగా బదులిస్తామని చైనా స్పష్టంచేసింది.చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి గుయో జియాకున్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ చేసిన విమర్శలను తిప్పికొట్టారు. యూరోపియన్ యూనియన్‌తో పాటు సాక్షాత్తు అమెరికానే రష్యాతో వాణిజ్యం నెరుపుతున్నాయని చెప్పారు. ఉక్రెయిన్ సంక్షోభాన్ని నివారించి శాంతిని నెలకొల్పేందుకు చైనా చర్చలను చురుకుగా ప్రోత్సహిస్తోందని ఓ ప్రశ్నకు సమాధానమిచ్చారు. చైనా, భారత్ దేశాలు రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేస్తూ ఆ దేశానికి ఆర్థిక బలాన్నిస్తున్నాయని ట్రంప్ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.'అమెరికా, ఈయూ దేశాలతోపాటు ప్రపంచంలోని చాలా దేశాలు రష్యాతో వాణిజ్యం చేస్తున్నాయి. చైనా, రష్యా కంపెనీలు డబ్ల్యూటీఓ నిబంధనలు, మార్కెట్ సూత్రాలకు అనుగుణంగా సహకారం అందించుకుంటూ కార్యకలాపాలు సాగిస్తున్నాయి. మేము ఏ థర్డ్ పార్టీని కూడా లక్ష్యంగా ఎంచుకోలేదు. ఎవ్వరి ప్రయోజనాలను కూడా దెబ్బతీయట్లేదు. మా న్యాయమైన హక్కులను, ప్రయోజనాలను కాపాడేందుకు ఏం చేయాలో అది మాత్రమే చేస్తాం' అని గుయో జియాకున్ చెప్పారు.

## ఐరాసలో నాకు ఘోర అవమానం.. దర్యాప్తు చేయాలి

లేఖ రాశానని తన సొంత మాధ్యమం ట్రూత్ సోషల్‌లో బుధవారం పేర్కొన్నారు.అందులో సీక్రెట్ సర్వీస్‌ను భాగస్వామి చేయాలని కోరానని తెలిపారు. 'ఐరాసలో నాకు అవమానం జరిగింది. ఒకటి కాదు.. రెండు కాదు..మూడు అత్యంత దురదృష్టకరమైన ఘటనలు జరిగాయి. మొదట ఎస్కలేటర్‌పై అడుగుపెట్టిన వెంటనే ఆగిపోయింది. మెలనియా నేను మెట్లు ఎక్కి వెళ్లాం. ఆ తర్వాత టెలిప్రాంప్టర్ పని చేయలేదు.అది దాదాపు 15 నిమిషాలపాటు ఆగిపోయింది. కానీ శుభవార్త ఏమిటంటే ఈ ప్రసంగానికి అద్భుతమైన రివ్యూలు వచ్చాయి. ఇక మూడోది ఆడిటోరియంలోని సౌండ్ సిస్టమ్ ఘోరంగా ఉంది. నేను ప్రసంగం ముగించిన తర్వాత నా భార్య మెలనియావైపు చూసి అడగ్గా..ఆమె ఒక్క ముక్క కూడా వినిపించలేదని చెప్పారు. ఇవి యాదృచ్ఛికం కాదు. ఆ సంస్థ తనను తాను చూసి సిగ్గుపడాలి' అని ట్రంప్ పేర్కొన్నారు. దీనిపై ఐరాస ప్రతినిధి స్టీఫెన్ డుజారిక్ స్పందించారు.'ట్రంప్ బృందంలోని వీడియోగ్రాఫర్ వారిని తన కెమెరాలో చిత్రీకరించడానికి వెనక్కి తిరిగి ఎస్కలేటర్ పై భాగానికి వెళ్తున్నారు. పై భాగానికి ఆయన చేరే సమయానికి ట్రంప్ దంపతులు ఎస్కలేటర్ మెట్లపై అడుగుపెట్టారు. వీడియోగ్రాఫర్ అనుకోకుండా భద్రత బటన్‌ను నొక్కి ఉంటారు. అందుకే అది ఆగింది. సెంట్రల్ ప్రాసెసింగ్ యూనిట్ దీనిని గుర్తించింది' అని పేర్కొన్నారు.

## ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు సర్కోజీకి ఐదేళ్ల జైలు

కుట్రకు పాల్పడినట్లు తేలడంతో పారిస్ క్రిమినల్ కోర్టు ఈ మేరకు తీర్పు వెలువరించింది.ఈ తీర్పుపై మాజీ అధ్యక్షుడు అప్పీలుకు వెళ్లినా జైలుకు వెళ్లక తప్పదని జడ్జి పేర్కొనడం గమనార్హం. లిబియాపై అప్పట్లో పశ్చిమదేశాలు విధించిన ఆంక్షలను సడలించేందుకు సర్కోజీ సాయమందించడం, ప్రతిగా సర్కోజీ ఎన్నికల ప్రచారానికి గడాఫీ నిధులను సమకూర్చడం ఈ కుట్రలో కీలకంగా ఉన్నాయి. సర్కోజీ 2007-12 కాలంలో ఫ్రాన్స్ అధ్యక్షుడిగా ఉన్నారు.

## 'హైదరాబాద్ మెట్రోపై సీఎం రేవంత్ వ్యాఖ్యలు సమంజసం కాదు'

'నిధుల సేకరణ అంశాలపై తగిన వివరాలు ఇవ్వాలి. కళ్ళు మూసుకుని ఏ ప్రాజెక్టుకు కేంద్రం నిధులు ఇవ్వదు. మెట్రో పై ఎల్ అండ్ టి నుంచి ఏకాభిప్రాయం కావాలి. దీనిపై ట్రై పార్టీ అగ్రిమెంట్ కావాలి. కాళేశ్వరం పై సిబిఐ దర్యాప్తు అంశం కేంద్రం వద్దకు వచ్చింది. దీనిపై సిబిఐ పరిశీలన చేస్తోంది. ఏ పార్టీతో మేం కలవం. టిఆర్ఎస్‌లో కలిసి కాపురం చేసి, పదవులు తెచ్చుకున్న చరిత్ర కాంగ్రెస్‌ది. మాకు నీతులు చెప్పవద్దు. నేపాల్ లాంటి జెన్ జి నిరసన రావాలన్న కేటీఆర్ డిమాండ్ దేశ ద్రోహం కిందకు వస్తుంది. నేపాల్ లాంటి దాడులను కేటిఆర్ కోరుకుంటున్నారా ?' అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు బీజేపీ ఫోబి యా పట్టుకుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సీఎంతో సహా ప్రతి ఒక్కరు బీజేపీపై ఇష్టారాజ్యంగా ఆరోపణలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు కలిసి పనిచేశారని, ప దవులు పంచుకున్నారని గుర్తు చేశారు. అలాంటి వారు బీజేపీకి నీతులు, కథలు చెప్పాల్సిన పనిలేదన్నారు.

## ఆత్మగౌరవ పోరాట పటిమకు నిదర్శనం చాకలి ఐలమ్మ

అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరనారి చిట్యాల(చాకలి)ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా వారి పోరాట స్ఫూర్తిని కేసీఆర్ స్మరించుకున్నారు.నాటి రాచరిక పాలనలో, భూస్వామ్య పెత్తందారీ వ్యవస్థ మీద ఐలమ్మ చేసిన పోరాటం.. తెలంగాణ మహిళా చైతన్యానికి బహుజన వర్గాల ప్రజాస్వామిక, ఆత్మగౌరవ పోరాట పటిమకు నిదర్శనం అన్నారు. ఎక్కడా రాజీ పడకుండా, సబ్బండ వర్గాల అభ్యున్నతి సంక్షేమమే ప్రధానంగా గత పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అమలు చేసిన విధానాలను, పథకాలను కొనసాగించడం ద్వారా మాత్రమే చాకలి ఐలమ్మ గారికి మనమందించే ఘన నివాళి అని కేసీఆర్ స్పష్టం చేశారుబీఆర్ఎస్ సీనియర్ నాయకులతో పార్టీ అధినేత కేసీఆర్ సమావేశమయ్యారు. ఎర్రవల్లి నివాసంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, మహమూద్ అలీ, పద్మారావు గౌడ్, సబితా రెడ్డితో భేటీ అయ్యారు.ఇదిలా ఉండగా.. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మాగంటి సునీత గోపీనాథ్‌ను కేసీఆర్ ప్రకటించారు.

## జగన్‌పై బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు చాలా సిగ్గుచేటు

అసెంబ్లీ సమావేశాల్లో వైసీపీ అధినేత జగన్‌పై టీడీపీ ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై వైసీపీ నేతలు భగ్గుమన్నారు. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, బాలకృష్ణ తక్షణమే క్షమాపణ చెప్పాలని ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షుడు దేవినేని అవినాశ్ డిమాండ్ చేశారు. విజయవాడలోని బాడవపేటలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన ఆధ్వర్యంలో ఈరోజు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా దేవినేని అవినాశ్ మాట్లాడుతూ... "సభలో సభ్యత లేకుండా జగన్‌పై బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు చాలా సిగ్గుచేటు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్లలో బాలకృష్ణ కుటుంబానికి చెందిన బసవతారకం ఆసుపత్రికి ఎంతో సహకరించారు. ఆయన సినిమాలకు కూడా అండగా నిలిచారు. ఇంత మంచి చేసిన వ్యక్తిపై నోరు పారేసుకోవడం బాలకృష్ణ దిగజారుడుతనానికి నిదర్శనం" అని విమర్శించారు. గతంలో బెజవాడ సాక్షిగా ప్రధాని మోదీ తల్లిని దూషించి, తర్వాత ఆయన్నే కౌగిలించుకున్న వ్యక్తి బాలకృష్ణ అని ఆయన గుర్తుచేశారు.సభలో ఏమాత్రం సంబంధం లేని సినీ నటుడు చిరంజీవిని కూడా బాలకృష్ణ విమర్శించారని అవినాశ్ మండిపడ్డారు.

## భారీ వర్షాలు.. ఏపీ సర్కార్ అప్రమత్తం

బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. 24 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉండటంతో కలెక్టర్లతో హోంమంత్రి వంగలపూడి అనిత సమీక్ష నిర్వహించారు. ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు సిద్ధంగా ఉండాలని హోంమంత్రి ఆదేశించారు. కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదకర పాయింట్లలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశం ఉందని.. కోస్తాంధ్ర, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయన్నారు. వర్షాల నేపథ్యంలో సహాయక చర్యలకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ పోలీసు, ఫైర్ సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని తెలిపారు. మత్స్యకారులు వేటకు వెళ్ళరాదనని ఆదేశించారు హోంమంత్రి. పొంగిపొర్లే కాలువలు, రోడ్లు దాటే ప్రయత్నం చేయరాదని సూచించారు.

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణ షెడ్యూల్ విడుదల

హైదరాబాద్: ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణ షెడ్యూల్ విడుదలైంది. సోమవారం, సెప్టెంబర్ 29 నుంచి అనర్హత పిటిషన్లపై విచారణ ప్రారంభం కానుంది. అనర్హత పిటిషన్లపై ఎల్లుండి నుంచి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణ చేయనున్నారు. ఎల్లుండి ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను విచారించనున్నారు. 12 గంటలకు కాలె యాదయ్య, ఒంటిగంటకు మహిపాల్‌రెడ్డి, మధ్యాహ్నం 3 గంటలకు బండ్ల కృష్ణమోహన్ విచారణకు హాజరుకానున్నారు. అక్టోబర్ 1న మరోసారి విచారణ కొనసాగనుంది.కాగా, పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కాలె యాదయ్య, అరికెపూడి గాంధీ, ప్రకాశ్‌గౌడ్‌లు రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిశారు. మధ్యాహ్నం అసెంబ్లీలోని స్పీకర్ చాంబర్‌లో శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో ఒక్కో ఎమ్మెల్యే స్పీకర్‌ను కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.స్పీకర్ ఇచ్చిన నోటీసులకు సమాధానమిచ్చేందుకు ఈ నెల 30వ తేదీ వరకు గడువు ఇవ్వాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పీకర్‌ను కోరినట్టు సమాచారం. అయితే, ఎమ్మెల్యేలకు ఇచ్చిన నోటీసులపై ఈ నెల 29వ తేదీ నుంచి స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రత్యక్ష విచారణకు ఇవాళ షెడ్యూల్ విడుదలైంది.

## ఇనుము మాయంపై విచారణ: మంత్రి కొల్లు రవీంద్ర

దీనిపై మంత్రి కొల్లు రవీంద్ర సమాధానమిస్తూ.. క్వార్ట్జ్‌ను కేంద్రం మేజర్ మినరల్ జాబితాలో చేర్చాక దాని అక్రమ తవ్వకం పెరిగిందని.. దీనికి సంబంధిచి విచారణ చేసి మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ సహా పలువురిని అరెస్టు చేయడం కూడా జరిగిందని తెలిపారు. ఇంకా ఈ కేసులు ముగ్గురిని అరెస్టు చేయాల్సి ఉందని అన్నారు. వీరు సుమారు 250 కోట్ల రూపాయల మేర క్వార్ట్జ్ తవ్వేశారని తేలిందన్నారు. ఈ విషయంపై వివరాలు తీసుకుని రికవరీ చేయడానికి కూడా అధికారులకు చట్టపరంగా ఆదేశాలు ఇస్తామని చెప్పారు. ఓబుళాపురం మైనింగ్ విషయంలో సీబీఐ సీజ్ చేసిన ఖనిజాన్ని మాయం చేసిన ఆరోపణలపైనా విచారణ చేయించి చర్యలకు ఆదేశాలు ఇస్తామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

# 'మేం కరుణానిధిని స్ఫూర్తిగా తీసుకున్నాం.

అని కొనియాడారు. కరుణానిధి విజన్‌ను స్టాలిన్, ఉదయనిధి అమలుచేస్తున్నారని అభినందించారు. 'మేం కరుణానిధిని స్ఫూర్తిగా తీసుకున్నాం. మా రాష్ట్రంలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీలకు 42 శాతం.. ఎస్సీ, ఎస్టీలకు 27 శాతం.. మొత్తంగా 69 శాతం రిజర్వేషన్లు ఇవ్వబోతున్నాం'అని వెల్లడించారు. ఎన్నో శతాబ్దాల నుంచి తమిళ, తెలుగు రాష్ట్రాలు, ప్రజల మధ్య సాంస్కృతిక, చారిత్రకంగా బలమైన సంబంధం ఉందని గుర్తుచేశారు. సామాజిక న్యాయం అమలులో తమిళనాడు, తెలంగాణ మధ్య సారూప్యతలున్నాయని సీఎం అన్నారు. మద్రాస్ స్టేట్ ముఖ్యమంత్రిగా పనిచేసిన కామరాజ్ నాడు తీసుకువచ్చిన విద్యా విధానాన్ని దేశం నేడు అనుసరిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ.. కామరాజ్ ప్లాన్‌ను తీసుకువచ్చారని, ఈ కార్యక్రమం తమిళనాడు యువతకు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందని పేర్కొన్నారు. దక్షిణాదికి చెందిన కేరళ, కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు తమిళనాడు విద్యా విధానం ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. తెలంగాణలో తాము విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. తమిళనాడు పేదలకు అండగా మంచి సీఎం స్టాలిన్ ఉన్నారని ప్రశంచారు. తెలంగాణలో యువతలో నైపుణ్యం పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ప్రారంభించినట్లు సీఎం రేవంత్ గుర్తుచేశారు. 'తెలంగాణలో ఏటా 1.10 లక్షల మంది ఇంజినీరింగ్ విద్యార్థులు కళాశాలల నుంచి బయటకు వస్తున్నారు. నైపుణ్యలేమితో ఉద్యోగాలు దక్కకపోతుండడంతో వారి స్కిల్స్ పెంచి ఉద్యోగాలు సాధించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని కూడా ప్రారంభించాం. ఇక్కడ అనేక మంది క్రికెట్, టెన్నిస్, ఇతర క్రీడాకారులు ఉన్నారు. అందులోకి సంజయ్ గోయెంకా, అభినవ్ బింద్రా, కపిల్ దేవ్, ఉపాసన కొణిదెల వంటి క్రీడాకారులు, కార్పొరేట్లను తీసుకున్నాం. స్పోర్ట్స్ అకాడమీని కూడా ఏర్పాటు చేస్తున్నాం. తమిళ విద్యార్థులు, కోచ్‌లకు స్పోర్ట్స్ యూనివర్సిటీలో అవకాశాలు కల్పిస్తాం. ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్స్ సాధించే బాధ్యత తెలంగాణ-తమిళనాడు తీసుకుంటాయి. మోదీ, అమిత్ షాతో అది సాధ్యం కాదు'అని సీఎం పేర్కొన్నారు. అన్ని వర్గాల విద్యార్థులు ఒకేచోట చదువుకోవాలన్న లక్ష్యంతో తెలంగాణలోని 100 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు నిర్మిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 'గతంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలకు వేర్వేరు పాఠశాలలు ఉండేవి. మేం వారంతా వేర్వేరని అనుకోవడం లేదు. అందుకే వంద నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను నిర్మిస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ విద్యార్థులంతా ఒకే చోట చదువుకుంటారు. ప్రతి స్కూల్‌ను 25 ఎకరాల్లో రూ.200 కోట్లతో నిర్మిస్తున్నాం. 1956లో ప్రారంభించిన ఐటీఐల్లో ఇప్పటికీ అదే సిలబస్ కొనసాగిస్తున్నారు. డీజిల్ మెకానిక్, ప్లంబర్ ట్రైనింగ్ ఇస్తున్నారు. అక్కడ శిక్షణ తీసుకున్న వారికి ఉపాధి లభించడం లేదు. అందుకే టాటా కంపెనీ భాగస్వామ్యంతో తెలంగాణలో ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా ( ఎటీఇ) అప్‌గ్రేడ్ చేస్తున్నాం. ఇటీవలే నూతన విద్యా విధానం తీసుకువచ్చాం. అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చే ఏడాది నుంచి నర్సరీ ప్రారంభిస్తున్నాం. తమిళనాడులో మాదిరే తెలంగాణలో కూడా అనేక ఉన్నత విద్యా సంస్థలున్నాయి. తమిళనాడు, తెలంగాణ దేశానికి రోడ్‌మ్యాప్ ఇవ్వనున్నాయి. నాలెడ్జ్ హబ్ కానున్నాయి. విద్య మాత్రమే దేశంలో సమానత్వం, సామాజిక న్యాయం, అభివృద్ధి సాధనకు మార్గమని భావిస్తున్నాం. విద్యను విప్లవంగా మేం భావిస్తున్నాం'అని తెలిపారు. భారీ వర్షాలపై అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష.. కీలక ఆదేశాలు జారీ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో శుక్రవారం ఉదయం నుంచీ ఎడతెరపిలేని వర్షం కురిసింది.దీంతో ఆఫీసులకు వెళ్లేందుకు ఉద్యోగులు నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి . సీఎస్ కె.రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాల్లో పరిస్థితుల్ని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.పలు జిల్లాల్లో ఈరోజు, రేపు రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల మేరకు ఆయా జిల్లాల్లో కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ప్రమాదకర పరిస్థితులు ఉన్న చోట ముందస్తు హెచ్చరికలతో ప్రజలను అప్రమత్తం చేయడమే కాకుండా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.

# ఎస్కేయూ అక్రమాలపై విచారణకు కమిటీ

చర్యలు తీసుకుంటామని విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ శాసనసభలో తెలిపారు.కంప్యూటర్ల కొనుగోలులో దుర్వినియోగం, యూనివర్సిటీ వాహనాలను వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం, నిబంధనలకు విరుద్ధంగా పదోన్నతులు, నియామకాలు, రిక్రూట్‌మెంట్‌లో రూల్స్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకపోవడంపై కమిటీ వేస్తామన్నారు. వంద రోజుల్లో నివేదిక తెప్పించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు .ప్రశ్నోత్తరాల సమయంలో శాసనసభ్యులు ఎంఎస్ రాజు, పల్లె సింధూర రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ... పారదర్శకంగా విశ్వవిద్యాలయాలు నడిపించాలనే లక్ష్యంతో ప్రజాప్రభుత్వం ఉందని తెలిపారు. ఆంధ్రా యూనివర్సిటీలో ఒక విద్యార్థి ఫిట్స్‌తో చనిపోయారని.. దీనిపై కొన్ని విద్యార్థి సంఘాలు ఆందోళన చేయడం సరికాదన్నారు. ప్రభుత్వపరంగా ఎలాంటి తప్పు లేకపోయినా రాజకీయాలు చేయడం సరికాదని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా యూనివర్సిటీ వీసీలను నియమిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రా యూనివర్సిటీని టాప్ -100 వర్సిటీల్లో ఒకటిగా తీర్చిదిద్దే బాధ్యతను ముఖ్యమంత్రి తనకు అప్పగించారని పేర్కొన్నారు. కొంతమంది వారి స్వార్థం కోసం కావాలని విశ్వవిద్యాలయాల్లో గొడవలు సృష్టించడం బాధాకరమన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలకు నూతన భవనాల నిర్మాణానికి చర్యలు రాష్ట్రంలో భవనాలు లేని పాలిటెక్నిక్ కళాశాలలకు నూతన భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు మంత్రి నారా లోకేశ్ (%ఛీుతీఖ రాశీవంప్థ%) శాసనసభలో తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రెండు కళాశాలల భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. చోడవరం, పొన్నూరు, బేతంచర్ల, మైదుకూరు, గుంతకల్లు కాలేజీలకు భూములు కేటాయించామని.. మచిలీపట్నం, కేఆర్ పురం, అనపర్తిలో త్వరలో కేటాయిస్తామని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎంపీ లాడ్స్, సీఎస్ఆర్ నిధులను అనుసంధానించి సొంత భవనాల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. పాలిటెక్నిక్‌లలో అడ్మిషన్లు 70శాతంగా ఉన్నాయన్నారు. కన్వెన్షనల్ కోర్సులకు ఎవరూ రావడం లేదని.. వాటిని రీడిజైన్ చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అస్వస్థతకు గురయ్యారు. ఆయన గత నాలుగు రోజులుగా వైరల్ జ్వరం, దగ్గుతో బాధపడుతున్నారు. దీనిపై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. పవన్ కల్యాణ్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా, 'ఓజీ' చిత్రం విజయం సాధించడంపైనా తన అభినందనలు తెలియజేశారు.పవన్ కల్యాణ్ త్వరగా శక్తిని పుంజుకుని, పూర్తి ఆరోగ్యవంతులు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు. "ఆంధ్రప్రదేశ్‌కు మీ సేవలను కొనసాగిస్తూ మాకు స్ఫూర్తినివ్వాలి. అలాగే, మీ అభిమానులు, శ్రేయోభిలాషులతో కలిసి 'ఓజీ' సినిమా అద్భుత విజయాన్ని మీరు జరుపుకోవాలి" అని లోకేశ్ తన సందేశంలో పేర్కొన్నారు.ప్రస్తుతం పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణం, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిపై ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తూ, ఆయన త్వరగా కోలుకోవాలని సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు.యంగ్ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వంలో పవన్ కల్యాణ్ గ్యాంగ్ స్టర్ గా నటించిన హై ఓల్టేజ్ యాక్షన్ చిత్రం 'ఓజీ' సెప్టెంబరు 25న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ చిత్రం ప్రీమియర్స్ నుంచే హిట్ టాక్ సొంతం చేసుకుంది. రివ్యూలన్నీ పాజిటివ్ గా ఉండడంతో పవర్ స్టార్ ఫ్యాన్స్ ఆనందంతో పొంగిపోతున్నారు. ఆమె చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు, వివిధ పార్టీల నాయకులు ఆమె చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్నారు. ఈ క్రమంలోనే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విట్టర్ వేదికగా చాకలి ఐలమ్మకు నివాళులర్పిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ గారు ధీరత్వానికి, తెలంగాణ నేల పోరాట పటిమకు ప్రతీక అని కొనియాడారు.

# 'బాబూ.. ఇప్పుడు శ్రీవాణి ట్రస్టు డబ్బులు మీ ఇంటికి వస్తున్నాయా?'

ట్రస్ట్ నిధులతో ఆలయాలు నిర్మించాలనేది వైఎస్ జగన్ ఆలోచన అని చెప్పారు. జగన్ ఆలోచన వల్లే ట్రస్ట్‌కి రూ.2 వేల కోట్లు వచ్చాయన్నారు.ఈ నిధులతోనే తమ హయాంలో చాలా ప్రాంతాల్లో ఆలయాలు నిర్మించామని చెప్పారు. శ్రీవాణి ట్రస్ట్‌పై చంద్రబాబు, పవన్ విషం చిమ్మారని తెలిపారు. నిధులు తాడేపల్లి వెళ్తున్నాయని దుష్ప్రచారం చేశారని ఆరోపించారు. ఇప్పుడు నిధులు చంద్రబాబు ఇంటికి వెళ్తున్నాయని, ఇప్పుడు ట్రస్ట్ ఆలోచన తనదేనని చంద్రబాబు అంటున్నారని భూమన ఎద్దేవా చేశారు.చంద్రబాబు పాలనలో శ్రీవాణి ట్రస్టుకు పదిరూపాయలు రాలేదన్నారు టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి. శ్రీవాణి ట్రస్టు విషయంలో చంద్రబాబు గతంలో విషం చిమ్మారు..ఇప్పుడు అవే డబ్బు మీ ఇంటికి వస్తున్నాయా? అని ప్రశ్నించారు. సనాతన ధర్మం గురించి పవన్ కళ్యాణ్ మాట్లాడాలి అని కామెంట్స్ చేశారు.టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి మీడియాతో మాట్లాడుతూ..'శ్రీవాణి ట్రస్ట్ అవినీతి అంటూ, ట్రస్ట్ డబ్బులు తాడేపల్లికి వెళ్ళాయి అంటూ విష ప్రచారం చేస్తున్నారు. మా నాయకుడు వైఎస్ జగన్‌కు పనులు చేయడం మాత్రమే తెలుసు. దేశం అంతా దేవాలయాలు నిర్మాణం చేయాలని, ప్రత్యేక దర్శనం ద్వారా దర్శనాలు ఇవ్వాలని చూశారు. చంద్రబాబు పాలనలో శ్రీవాణి ట్రస్టుకు పది రూపాయలు కూడా రాలేదు. వైఎస్ జగన్ పాలనలో శ్రీవాణి 2019 నుంచి ఇప్పటి వరకు 2038 కోట్లు జమ అయ్యాయి. అది జగన్ వల్లే జరిగింది.శ్రీవాణి ట్రస్ట్ ద్వారా దేశం అంతా ఆలయాలు నిర్మించండి అని చంద్రబాబు ఇప్పుడు చెప్తున్నారు. 3500 ఆలయాలు వైఎస్ జగన్ పాలనలో పూర్తి అయ్యాయి. అందులో 300 ఆలయాలు జీవోద్ధరణ చేయించారు. ఇప్పుడు పాలన ఉండి ఉంటే దేశ వ్యాప్తంగా లక్ష గుళ్ళ నిర్మాణం జరిగి ఉండేది. మరి.. ఇప్పుడు శ్రీవాణి నిధులు అన్ని చంద్రబాబు ఇంటికి వస్తున్నాయా?. శ్రీనగర్, ముంబై, భువనేశ్వర్, విశాఖలో శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఆలయాలు నిర్మాణం చేశాం.నాడు శ్రీవాణి ట్రస్టుపై విషం చిమ్మారు.. ఇప్పుడు అదే ట్రస్ట్ గురించి మీరు పొగుడుతున్నారు. చంద్రబాబు.. మీ మాదిరిగా వైఎస్ జగన్ రంగనాయకుల మండపం గురించి చెప్పుకోలేదు. గుడి లోపల ఏఐ టెక్నాలజీ వాడటం ఆగమ శాస్త్రం విరుద్ధం. మీరు చెప్పినట్లు చేస్తే సంతృప్తికర దర్శనం అనేది దుర్లభం. అమరావతి గ్రాఫిక్స్ మాదిరే ఆదిదేవుడిని గ్రాఫిక్స్‌లో చూపించాలని చెప్పదలుచుకున్నారా?. వైఎస్ జగన్ చేసిన మంచిని అంగీకరించండి. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు.. ఆయన కార్యాలయంలోనే బూతులు మాట్లాడుతున్నారు. సనాతన ధర్మం గురించి పవన్ కళ్యాణ్ మాట్లాడాలి. శ్రీవాణి ట్రస్ట్ రాగానే రద్దు చేస్తామని చెప్పిన వ్యక్తి టీటీడీ చైర్మన్ బీఆర్. నాయుడు20 ఏళ్ల ముందే బాలకృష్ణకు పిచ్చి పట్టింది అని ఆయన బావగారు పుస్తకంలో రాశారు. ఆయన బావగారు దగ్గుబాటి వెంకటేశ్వర రావు రాసుకొచ్చారు. బాలకృష్ణకు కృతజ్ఞత ఉంటుంది అనుకున్నా. దివంగత నేత వైఎస్సార్ ఆనాడు బాలకృష్ణకు సాయం చేశారు. బాలకృష్ణ తప్పతాగి మాట్లాడారు అని ఘాటు విమర్శలు చేశారు.

# జీఎస్టీ సంస్కరణలతో ఏపీ ప్రజలకు రూ.8 వేల కోట్ల లబ్ధి

ఆమోదం పొందింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జీఎస్టీ వంటి విప్లవాత్మక మార్పు ప్రపంచంలోనే ఎక్కడా జరగలేదని తెలిపారు. ఈ ఘనత ప్రధాని నరేంద్ర మోదీకి దక్కుతుందని పేర్కొన్నారు. జీఎస్టీ లబ్ధిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు."పల్నాడు జిల్లా గుండ్లపల్లికి చెందిన తెదేపా కార్యకర్త తోట చంద్రయ్యను అత్యంత దారుణంగా హత్య చేశారు. అప్పట్లో ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు ఆ గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి రూ.25 లక్షలు ఆర్థిక సాయం చేయడంతో పాటు పాడె మోశారు. రాజకీయ ప్రేరేపిత హింసకు బలైపోయిన వారికి అండగా నిలబడేందుకు ప్రభుత్వ ఉద్యోగం హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దిశగా చర్యలు తీసుకున్నాం. తోట చంద్రయ్య కుమారుడు తోట వీరాంజనేయులుకు ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించాం. సీఎంతో పాటు మంత్రి నారా లోకేశ్ ఈ విషయంలో చొరవ చూపారు. తీవ్రవాదుల హింసకు బలైపోయిన వారికి ఉద్యోగాలు ఇచ్చిన చరిత్ర గతంలో ఉంది. అదే క్రమంలో ఇప్పుడు రాజకీయ హింసకు బలైపోయిన వారికి ఉద్యోగం ఇస్తున్నారు" అని పయ్యావుల తెలిపారు.నాలా చట్టం రద్దు చేస్తూ ఏపీ శాసనసభ నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన బిల్లును రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ అసెంబ్లీలో ప్రవేశపెట్టగా.. సభ ఆమోదించింది. నాలా చట్టం వల్ల స్థానికంగా ఇబ్బందులు వస్తున్నాయని. భూ మార్పిడి చాలా ఇబ్బంది అవుతోందని మంత్రి తెలిపారు. దీనివల్ల పరిశ్రమల స్థాపన, స్థిరాస్తి రంగం అభివృద్ధికి ఇబ్బందులు వస్తున్నాయన్నారు. అందుకే చట్టాన్ని రద్దు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని సభకు వివరించారు.

7 బిల్లులకు మండలి ఆమోదముద్ర

శాసనసభలో ఆమోదం పొందిన 7 బిల్లులకు మండలి ఆమోదముద్ర వేసింది. సంబంధిత శాఖల మంత్రులు సభలో బిల్లులను ప్రవేశపెట్టి వాటిని ఆమోదించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ సవరణ బిల్లు 2025కు శాసన మండలి ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయం సవరణ బిల్లు 2025, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల సవరణ బిల్లు-2025కు శాసన మండలి ఆమోద ముద్ర వేసింది. ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల రెండో సవరణ బిల్లు-2025, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల మూడో సవరణ బిల్లు 2025, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల నాలుగో సవరణ బిల్లు-2025, ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల సవరణ బిల్లు 2025కు శాసన మండలి ఏకగ్రీవంగా ఆమోద ముద్ర వేసింది.రూ.7,500 కోట్లతో బిహార్‌లోని ఎన్డీయే ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చింది. మహిళా సాధికారత, స్వయంఉపాధి కల్పించడం దీని ఉద్దేశం. ప్రతి కుటుంబంలో ఒక మహిళకు ఈ స్కీమ్ కింద రూ.10వేలు నేరుగా అందాయి తర్వాత వివిధ దశల్లో ఆ సహాయం రూ.2 లక్షల వరకు ఉండనుంది. స్వయంఉపాధి కోసం పశుపోషణ, వ్యవసాయం, టైలరింగ్ వంటి రంగాల్లో ఆ మొత్తాన్ని ఉపయోగించుకోవచ్చని ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది.ఈ కార్యక్రమం సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి మోదీ మాట్లాడారు. "ఈ నవరాత్రి సందర్భంగా బిహార్ మహిళల సంతోషంలో నేనూ భాగమైనందుకు ఆనందంగా ఉంది. ఇక్కడ నాకు స్క్రీన్‌పై లక్షలాదిమంది మహిళలు కనిపిస్తున్నారు. వారి ఆశీర్వాదాలు మాకు గొప్ప బలం" అని పేర్కొన్నారు. "ప్రధానమంత్రి మోదీ మీకోసం పని చేస్తున్నారు. గత ప్రభుత్వం అలా కాదు. ఆయన (లాలూ ప్రసాద్ యాదవ్‌ను ఉద్దేశించి) సీఎం పదవిని కోల్పోయినప్పుడు.. తన సతీమణిని ముఖ్యమంత్రిని చేశారు. తన కుటుంబం గురించి మాత్రమే ఆందోళన చెందారు. మేం మాత్రం బిహార్ ప్రజలందరి కోసం పనిచేస్తాం" అని విపక్ష ఆర్జేడీపై నీతీశ్‌కుమార్ విమర్శలు చేశారు.బీహార్‌లో మహిళా సాధికారతే లక్ష్యంగా ఎన్డీయే ప్రభుత్వం ఓ కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన'ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ పథకం కింద తొలి దశలో రాష్ట్రవ్యాప్తంగా 75 లక్షల మంది మహిళల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ. 10,000 చొప్పున జమ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ఒకేసారి మొత్తం రూ. 7,500 కోట్లను లబ్ధిదారులకు బదిలీ చేశారు.ఈ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం పాట్నాలో జరగ్గా, ప్రధాని మోదీ ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. పాట్నాలోని కార్యక్రమంలో ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ఉప ముఖ్యమంత్రులు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కొందరు లబ్ధిదారులతో ముచ్చటించారు.

# బిహార్ నుంచే మోదీ సర్కార్ పతనం

మోదీ ప్రభుత్వ అవినీతి పాలన పతనానికి నాంది పలుకుతాయని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. బిహార్ సీఎం నితీశ్‌కుమార్‌ను భారంగా భావిస్తున్న బీజేపీ ఆయనను మానసికంగా రిటైర్ చేసిందని చెప్పారు. పట్నాలో సీడబ్ల్యూసీ భేటీలో ఖర్గే మాట్లాడారు. బిహార్‌ను ఒక ఉదాహరణగా చూపించి లక్షలాది మంది ఓట్లను తొలగించడానికి దేశవ్యాప్తంగా కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఓటరు జాబితాను తారుమారు చేయడానికి ప్రయత్నాలు సాగుతున్నాయని, ఈ సమయంలో రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు మనమంతా ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. మన దేశం అంతర్జాతీయంగా ఎదుర్కొంటున్న సమస్యలకు మోదీ ప్రభుత్వం దౌత్యపరంగా విఫలమవడం కావడమే కారణమని ఆరోపించారు. మోదీ గొప్పగా చెప్పుకుంటున్న స్నేహితులే భారత్‌ను సమస్యల వలయంలోకి నెట్టారని మండిపడ్డారు. ఒకవైపు స్వదేశీ అని చెబుతున్న మోదీ మరోవైపు చైనాకు బహిరంగంగా ఎర్ర తివాచీ పరుస్తున్నారని ఖర్గే ధ్వజమెత్తారు. బిహార్‌లో తాము అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీల రక్షణ చట్టం తరహాలో ఆర్థికంగా వెనుకబడిన తరగతుల(ఈబీసీ)ను వేధింపుల నుంచి రక్షించడానికి చట్టం తీసుకొస్తామని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. సీడబ్ల్యూసీ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈబీసీలకు న్యాయం చేయడానికి 10 సంకల్పాలను ప్రకటించారు. స్థానిక సంస్థల్లో ఈబీసీల రిజర్వేషన్లను 20 శాతం నుంచి 30 శాతానికి పెంచుతామన్నారు. రూ.25 కోట్ల విలువైన ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు, ఈబీసీలకు కలిపి 50 శాతం కోటా కల్పిస్తామన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఈబీసీలు ప్రవేశాలు కల్పిస్తామని తెలిపారు. అంతేకాకుండా ఉచితంగా భూమి పంపిణీ చేస్తామన్నారు. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో రిజర్వేషన్ల విషయంలో నిర్ణయాలు తీసుకోవడానికి ఉన్నత స్థాయి రిజర్వేషన్ రెగ్యులేటరీ అథారిటీ ఏర్పాటు చేస్తామని రాహుల్ ప్రకటించారు. ఓట్ల చోరీపై త్వరలో హైడ్రోజన్ బాంబు పేల్చబోతున్నానని స్పష్టంచేశారు.

అఖండ భూమి

ఆదివారం 28-09-2025

# కరుడు కట్టిన అంతర్రాష్ట్ర దొంగలు అరెస్ట్

**తూర్పుగోదావరి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వారి ఆదేశాలు మేరకు తూర్పుగోదావరి జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ క్రైమ్ వారి పర్యవేక్షణలో, శనివారం బొమ్మూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.**





రాజమహేంద్రవరం సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్): విలేకరుల సమావేశంలో, తూర్పుగోదావరి జిల్లా ఈస్ట్ జోన్ డిఎస్పి ఒక స్పెషల్ టీం గా ఏర్పడి, కేసు దర్యాప్తులో భాగంగా బొమ్మూరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గారికి రాబడిన సమాచారం మేరకు తూర్పుగోదావరి జిల్లా సౌత్ జోన్ డిఎస్పి ప్రస్తుత ఈస్ట్ జోన్ ఇంచార్జ్ డిఎస్పి శ్రీమతి భవ్య కిషోర్, పర్యవేక్షణలో బొమ్మూరు ఇన్స్పెక్టర్ మరియు వారి సిబ్బందితో కలిసి బొమ్మూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంటి దొంగతనాలు చేస్తున్న అంతరాష్ట్ర ముద్దాయిలు అయిన ప్రశాంత్ కుమార్ కారడ, మరియు సాగర్ కుమార్ పాండా, అనువారిని 26/9/25 లాలాచెరువు హౌసింగ్ బోర్డ్ కాలనీ వద్ద రెండు గంటలకు అరెస్ట్ చేయడమైనది చోరీ చేసిన నగదును, మరియు బంగారు వస్తువులు, ముద్దాయిల వద్ద నుండి రికవరీ చేయడం జరిగిందని ఈ కేసు దర్యాప్తులో ప్రతిభ కనబరచి, ఎంతో చాకచక్యంగా స్పెషల్ టీములుగా ఏర్పడి, ముద్దాయిలను అరెస్టు చేసిన కాశీ విశ్వనాథం, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బొమ్మూరు, ఆర్ మురళీమోహన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బొమ్మూరు పిఎస్, పి వెంకటేశ్వరరావు, ఎం ప్రసాద్, డి వెంకటరమణ, కే సురేష్ బాబు, బి హరీష్, వై పూర్ణిమ రాజ్, ఏ మణికంఠ, ఈ కేసులో ప్రతిభను కనబరిచి అంత రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసినందుకు తూర్పుగోదావరి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వారు అభినందించారు,

**ముద్దాయిల పేర్లు:** ప్రశాంత్ కుమార్, (సన్నాఫ్ లేట్ సుమంత్ కుమార్), ఏజ్ 35 ఇయర్స్, సి.ఐ.ఎస్.సి మాల, నీల్ పాట్నా, క్రిస్టెన్ పేట, బరంపురం, ఒడిస్సా. సాగర్ కుమార్ పాండా (సన్నాఫ్ రామచంద్ర పాండా) ఏజ్ 34 సి బై ఒడియా బ్రాహ్మి న్ గాజుపాటి నగర్ బరంపూర్ సాధార్ గంజాం ఒడిస్సా స్టేట్.

**వివరాలు:** విశాఖపట్నం ఏరియా 11 కేసులు, కాకినాడ ఏరియా నాలుగు కేసులు, గుంటూరు ఏరియా మూడు కేసులు, బరంపురం ఒరిస్సా ఏరియా ఐదు కేసులు, బైద్యనాథ్ పోలీస్ స్టేషన్ నాలుగు కేసులు, బడా బజార్ పోలీస్ స్టేషన్ ఐదు కేసులు, గుసాన్ నువ్వు పోలీస్ స్టేషన్ ఎనిమిది కేసులు, కూకట్పల్లి హైదరాబాద్ 6 కేసులు, ప్రతాప్ నగర్ నాగపూర్ 10 కేసులు, మొత్తం 56 కేసులు.

**స్వాధీనపరుచుకున్న ఆస్తి:** నాలుగు బంగారు ఉంగరాలు 23.63 గ్రాములు, మూడు బంగారపు చైన్స్ 66.41 గ్రాములు, బంగారుపు లాకెట్ 4.97 గ్రాములు, ఒక ప్లాటినం ఉంగరం 8.25 గ్రాములు, బంగారు కడ్డీ 125.956 గ్రాములు, నగదు మొత్తం: 4,21,000 రూపాయలు, మొత్తం సుమారు 8 లక్షల పదివేల రూపాయలు,

# గర్భవతులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి




**యర్రగొండపాలెం సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** శనివారం రోజు ఎర్రగొండపాలెం. పుల్లల చెరువు మండలాలలో అనేక గూడాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పిలుపు సార్స్ సంస్థ డైరెక్టర్ సునీల్ కుమార్ చిల్డ్రన్ బిలీవ్ వారి సహాయ సహకారాలతో దాదాపుగా 10 రకాలైన కూరగాయలు. 4 రకాల పండ్ల మొక్కలు చెంచులకు గూడాలు మరియు గ్రామాలలో ముఖ్యంగా గర్భవతులు. బాలింతల్ని దృష్టిలో ఉంచుకొని వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని. వారి ఇంటి దగ్గర స్థలం ఏర్పాటు చేసుకొని అక్కడ దాదాపు10 రకాల కూరగాయ విత్తనాలు వేసుకొని పండించు కోవాలని వారికి అవగాహన కల్పించి . గర్భవతులను దృష్టిలో పెట్టుకొని వారు అక్కడే పండించుకుని తినాలి. 200 చెంచు కుటుంబాలకు అందించడం జరిగినది. చెంచు గుడాలల్లో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు చక్కగా వినియోగించుకోవాలని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడాడెలలో ఉన్నటువంటి గ్రామ ప్రజలు బాల బాలికల చాలా చక్కగా సహకరించి ఈ కార్యక్రమాన్ని చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీటిడిఏ ప్రెసిడెంట్ సిఐసి వాలంటీర్ అంగనవాడి సార్ట బాల ప్రకాశం టీం పాల్గొని మొక్కలు. విత్తనా లు పంపిణీ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగినది.

# అనారోగ్యం తోఆశ కార్యకర్త మృతి



**జి.మాడుగుల, సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండలంలోని గేమ్మెలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కుడ్డంగి బయలువీధికి చెందిన ఆశ కార్యకర్త సప్పి పండమ్మ(59) అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. ఆమె మృతికి వైద్య సిబ్బంది, తోటి ఆశ కార్యకర్తలు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసారు.

# శ్రీకనకదుర్గ అమ్మవారి నవరాత్రుల్లో 6 వరోజు శ్రీమహాలక్ష్మిదేవిగా అవతరించి భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



**కాకినాడ సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ మహాలక్ష్మి నగర్ లో వేంచేసిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి నవరాత్రుల్లో 6 వ రోజు శ్రీమహాలక్ష్మి దేవిగా అవతరించి భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు... అమ్మవారికి అర్చనలు ప్రత్యేక కుంకుమార్చన నిర్వహించిన ఆలయ అర్చకులు సునీల్ శర్మ. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ శ్రీ మహాలక్ష్మి అనగా లక్ష్యానికి దారితీసే దేవత,లక్ష్యం సిద్ధిస్తే లక్ష్మీకటాక్ష్యం పొందినట్లేనని,శ్రీ మహాలక్ష్మీదేవి త్రిమూర్తులలో ఒకరైన విష్ణువు భార్య, పార్వతి-సరస్వతితో పాటు త్రిదేవతలలో శ్రీమహాలక్ష్మీదేవి ఒకరని,ఈమె డబ్బు-సంపద-శాంతి శ్రేయస్సు-అదృష్టాలకు దేవతగా శ్రీమహా లక్ష్మీదేవి ఉంటుందని, శ్రీమహాలక్ష్మిదేవి రెండు చేతులతో పుష్పాలను పట్టుకొని,రెండు చేతులతో బంగారు నాణేలను అనుగ్రహిస్తూ తామర పువ్వుమీద కూర్చుని ఏనుగులతో ఉంటుందని,ఈమెకు అనేక అవతారాలు ఉన్నాయని,విష్ణు దేవేరి అయిన లక్ష్మీ,విష్ణువు భూమిపై రకరకాల అవతారాలను ఎత్తగా, అతనితో పాటు ఈమె కూడా భూలోకంలో రామాయణంలో రాముడిభార్య సీతగా, మహాభారతంలో కృష్ణుడి భార్య రుక్మిణిగా, కలియుగంలో వెంకటేశ్వరస్వామి భార్య పద్మావతిగా అవతారాలను ఎత్తి అతనిని వివాహం చేసుకున్నదని, శ్రీమహాలక్ష్మీ మంత్రాన్ని ప్రతిరోజు మనస్ఫూర్తిగా జపిస్తే అనుకూల ఫలితాలు దక్కుతాయని జీవితంలో ఎదురయ్యే ఆటంకాలు తొలగిపోయి విజయాలు సొంతమవుతాయని శ్రీమహాలక్ష్మీదేవి ముల్లోకాలలో పూజించబడుతుందని శ్రీమహాలక్ష్మీదేవి మంత్రాలను ప్రతిరోజు చదివితే పేదరికం పోయి అదృష్టం మిమ్మల్ని వెంటాడుతుందని కోటీశ్వరులవుతారని ఈ సందర్భంగా శర్మ తెలిపారు.

# శ్రీలలితా దేవి అమ్మవారి నవరాత్రులలో 6వ రోజు శ్రీలక్ష్మీదేవిగా అవతరించి భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



**యానం సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** యానాంలో వేంచేసిన శ్రీ లలితాదేవి అమ్మవారి నవరాత్రుల 6వ రోజు శ్రీ లక్ష్మీదేవిగా అవతరించి భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు, అమ్మవారికి ప్రత్యేక అర్చనలు, కుంకుమార్చనలు నిర్వహించిన ఆలయ అర్చకులు మానేపల్లి గణేష్,ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ లక్ష్మి అనగా లక్ష్యానికి దారితీసే దేవత,లక్ష్యం సిద్ధిస్తే లక్ష్మీకటాక్ష్యం పొందినట్లేనని, లక్ష్మీదేవి త్రిమూర్తులలో ఒకరైన విష్ణువు భార్య, పార్వతి-సరస్వతితో పాటు త్రిదేవతలలో లక్ష్మీదేవి ఒకరు..ఈమె డబ్బు-సంపద శాంతి శ్రేయస్సు-అదృష్టాలకు దేవతగా లక్ష్మీదేవి ఉంటుందని,లక్ష్మీదేవి రెండు చేతులతో పుష్పాలను పట్టుకొని, రెండు చేతులతో బంగారు నాణేలను అనుగ్రహిస్తూ తామర పువ్వుమీద కూర్చుని ఏనుగులతో ఉంటుందని,ఈమెకు అనేక అవతారాలు ఉన్నాయని,విష్ణు దేవేరి అయిన లక్ష్మీ,విష్ణువు భూమిపై రకరకాల అవతారాలను ఎత్తగా, అతనితో పాటు ఈమె కూడా భూలోకంలో రామాయణంలో రాముడిభార్య సీతగా, మహాభారతంలో కృష్ణుడి భార్య రుక్మిణిగా, కలియుగంలో వెంకటేశ్వరస్వామి భార్య పద్మావతిగా అవతారాలను ఎత్తి అతనిని వివాహం చేసుకున్నదని,లక్ష్మి దేవిని మహాలక్ష్మిఅని కూడా అంటారని,లక్ష్మీ మంత్రాన్ని ప్రతిరోజు మనస్ఫూర్తిగా జపిస్తే అనుకూల ఫలితాలు దక్కుతాయని జీవితంలో ఎదురయ్యే ఆటంకాలు తొలగిపోయి విజయాలు సొంతమవుతాయని శ్రీలక్ష్మీదేవి ముల్లోకాలలో పూజించబడుతుందని శ్రీలక్ష్మీదేవి మంత్రాలను ప్రతిరోజు చదివితే పేదరికం పోయి అదృష్టం మిమ్మల్ని వెంటాడుతుందని కోటీశ్వరులవుతారని ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మానేపల్లి గణేష్ తెలిపారు.

# ఇందుకూరుపేటలో స్వస్థ వారి స్వశక్తి పరివార అభియాన్ కార్యక్రమం ఘనంగా





**రంపచోడవరంనియోజకవర్గం, సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంని యోజకవర్గం దేవీపట్నం మండలంలోని ఇందుకూరుపేట హెడ్‌క్వార్టర్స్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం (27వ తేదీ) స్వస్థ వారి స్వశక్తి పరివార అభియాన్ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టగా, దేవీపట్నం మండలంలో ఇది నాలుగవ కార్యక్రమం కావడం విశేషం. ఈ అభియాన్‌ను డాక్టర్ క్రాంతి సౌజన్య ఆధ్వర్యంలో ముందుకు తీసుకువెళ్తున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఎంపీడీఓ సల్మాన్ రాజ్, సర్పంచ్ కృష్ణ బాబు హాజరయ్యారు. రాజకీయ పరంగా టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ప్రతినిధులు కూడా పాల్గొని అభియాన్ ప్రాముఖ్యతను ప్రజల్లో చాటారు. ఈ సందర్భంలో జనసేన మండల అధ్యక్షుడు రాయుడు మాట్లాడుతూప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని %చీణూ% ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం గిరిజన మహిళలకు నిజమైన వరం” అని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో రక్తహీనత (అనీమియా) తీవ్రమైన సమస్యగా మారి, చిన్నా%-%పెద్దా తేడా లేకుండా మహిళలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.రక్తహీనత వల్ల చికిత్సలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చేయించుకోవడం చాలా ఖరీదైనదని, చాలా మంది ఆర్థికంగా దెబ్బతింటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. %చీణూ% ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ అభియాన్ ద్వారా మహిళలకు ఉచిత రక్తపరీక్షలు, ఆరోగ్య సూచనలు, అవసరమైన మందులు లభిస్తాయని, తద్వారా ప్రతి మహిళ హెల్దీగా ఉండే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి మహిళా మూర్తి ఆరోగ్యంపై అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు మట్టా సందీప్ నాయుడు, తాళ్లూరి పవన్ కుమార్ రెడ్డి, ఐనవిల్లి భద్రం, కొత్తపల్లి సతీష్, కోండ్ల సురేష్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు కారం రామన్న దొర, అయినాల వెంకటేశ్వరరావు, అలాగే టీడీపీ నాయకులు ధాకారపు సత్యన్నారాయణ, మహిళా నాయకురాలు పోశమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకొని కార్యక్రమానికి విశేష స్పందన చూపారు.

# ప్రభుత్వ కార్యాలయము వద్ద స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం చేస్తున్న టిడిపి మండల అధ్యక్షులు వెంకటరమణ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సముదాయంలో శనివారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా తాసిల్దార్ కార్యాలయం దగ్గర తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో చెత్తను గూర్చి శుభ్రం చేయడం జరిగింది ప్రతి ఒక్కరు గ్రామాలలో చెత్తను శుభ్రం చేసి పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నెలలో మూడవ శనివారం ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రం చేయుట చెత్తను తొలగించడం వేకుగా పెరిగిన మొక్కలను తొలగించి శుభ్రం చేయుట మన అందరి బాధ్యతని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిని జి మంగ వేణి ఎంపీడీవో ఎం సత్య శ్రీనివాస్ డిప్యూటీ తాసిల్దార్ వాసు నాతవరం గ్రామ విఆర్ఓ బాబు నాతవరం గ్రామపంచాయతీ కార్యదర్శి లాలం శేషు రెవెన్యూ సిబ్బంది మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కామారెడ్డి జిల్లా న్యాయస్థానాన్ని సందర్శించిన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి , కామారెడ్డి జిల్లా పరిపాలనా న్యాయమూర్తి జస్టిస్ నర్సింగరావు నందికొండ కామారెడ్డి జిల్లా న్యాయస్థానాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా ప్రథమ జిల్లా జడ్జి డాక్టర్ సిహెచ్ వి ఆర్ ఆర్ వరప్రసాద్ , జిల్లా న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు మరియు కోర్టు సిబ్బంది గౌరవనీయ హైకోర్టు న్యాయమూర్తి కి ఘన స్వాగతం పలికారు. మొదట వృక్షార్చన కార్యక్రమం నిర్వహించబడింది. ఇందులో గౌరవనీయ న్యాయమూర్తి గారు స్వయంగా మొక్క నాటగా, ఆయన వెంట జిల్లా కలెక్టర్ అశీష్ సంగ్వాన్, ఐ.ఏ.ఎస్., జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర గారు, ఏ.ఎస్.పీ. చైతన్య గారు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కామారెడ్డి కార్యదర్శి మిస్ టీ. నాగరాణి గారు, సీనియర్ సివిల్ జడ్జి కామారెడ్డి డాక్టర్ సూర సుమలత , ప్రథమ జూనియర్ సివిల్ జడ్జి శ్రీ కే. సుధాకర్ , అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి బి. దీక్ష , జూనియర్ సివిల్ జడ్జి వినీల్ కుమార్ (బిచ్కుంద), శ్రీమతి సుష్మ (యెల్లారెడ్డి), మిస్ భార్గవి (బాన్సువాడ) జిల్లా అటవీ అధికారి శ్రీమతి నిఖిత మొక్కలు నాటారు. తరువాత గౌరవ హైకోర్టు న్యాయమూర్తి గారు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కామారెడ్డి శాఖ మరియు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి బి. దీక్ష గారు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గౌరవ జస్టిస్ నర్సింగరావు నందికొండ గారికి ప్రథమ జిల్లా జడ్జి డాక్టర్ %జ౧. ఎ. =. =%. వరప్రసాద్ గారు మొక్కను సమర్పించారు. వేదికపై జిల్లా కలెక్టర్ అశీష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, జిల్లా అటవీ అధికారి నిఖిత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద రమేష్, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ రాజన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభను ప్రథమ జిల్లా జడ్జి డాక్టర్ %జ౧. ఎ. =. =%. వరప్రసాద్ గారు మరియు గౌరవ శ్రీ జస్టిస్ నర్సింగరావు నందికొండ గారిని ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం జరిగిన సత్కార కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అశీష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అడ్వకేట్ / గవర్నమెంట్ ప్లీడర్ కె. శ్యామ్ గోపాల్ రావు మరియు కామారెడ్డి బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు డాక్టర్ నీలా బాలచంద్ర గారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో రక్తదాతలకు అభినందన పత్రాలు అందజేసి, పండ్లు మరియు రిఫ్రెష్‌మెంట్స్ పంపిణీ చేశారు. ఈ సభ లో ఆయన మాట్లాడుతూ రక్తదానం ప్రాణాలను కాపాడే పుణ్యకార్యం అని, ముఖ్యంగా థాలసీమియా బాధిత చిన్నారులకు ఇది ఎంతో మేలు చేస్తుందని, తాను రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యుడినని గౌరవ హైకోర్టు న్యాయమూర్తి గారు తన ప్రసంగంలో పేర్కొన్నారు. తదనంతరం గౌరవ న్యాయమూర్తి గారు జిల్లా కలెక్టర్ అశీష్ సంగ్వాన్ గారిని, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర గారిని వాళ్ల పని తీరు మెచ్చి సత్కరించారు. ఆపై జిల్లా లోని న్యాయమూర్తులతో సమావేశమై జుడీషియల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం కోర్టు భవనాన్ని సందర్శించి, కామారెడ్డి జిల్లా కోర్టుకు ప్రభుత్వం కేటాయించిన భూమిని ప్రత్యక్షంగా పరిశీలించారు.

# రాష్ట్ర మానవ వనరుల శాఖ మాత్యులు శ్రీ నారా లోకేష్ ని కలిసిని ఎమ్మెల్యే సత్యప్రభ



**ప్రత్తిపాడు సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** గౌరవ శాసన సభ్యురాలు శ్రీమతి వరుపుల సత్య ప్రభ రాజా విజయవాడలో రాష్ట్ర మానవ వనరుల శాఖామాత్యులు శ్రీ నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి, తమ నియోజకవర్గంలో ఉన్నత విద్యా సౌకర్యాల అవసరాన్ని వివరించారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే గారు, ప్రత్తిపాడు నియోజకవర్గంలో డిగ్రీ మరియు పూర్తి స్థాయి జూనియర్ కాలేజీలు లేనందున విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఉన్నత విద్య కోసం విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, దీనివల్ల చదువుపై ఆసక్తి ఉన్న చాలా మంది విద్యార్థులు మధ్యలోనే చదువు మానుకోవాల్సిన పరిస్థితులు వస్తున్నాయని మంత్రి వద్ద ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గ ప్రధాన కేంద్రం ప్రత్తిపాడులో ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అలాగే ప్రత్తిపాడు మండలం లంపక లోవలో పూర్తి స్థాయిలో ఇంటర్మీడియట్ కళాశాల ఏర్పాటు చేయాలని మంత్రి కి వినతి పత్రం అందజేశారు ఎమ్మెల్యే వినతిని పరిశీలించిన మానవ వనరుల శాఖామాత్యులు శ్రీ నారా లోకేష్ సానుకూలంగా స్పందించి, సమస్యలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చిన నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు

# కామారెడ్డిలో ఘనంగా కొండ బాపూజీ జయంతి ఉత్సవాలు







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** శనివారం జిల్లా కేంద్రంలోని సి.ఎస్.ఐ చర్చి ఎదురుగా గల కొండ లక్మణ్ బాపూజీ విగ్రహం వద్ద బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొండ లక్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కొండ లక్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొండ లక్మణ్ బాపూజీ నిజాం నిరంకుశ విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించిన మహనీయ నేత అని అన్నారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించారని అని ముఖ్య భూమిక పోషించారని అన్నారు. ఆయన చూపిన పోరాటపటిమ నేటితనానికి ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్, సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్, బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, రాజయ్య, నాగరాజు, ఆజాద్, వినోద్, పవన్, జీవన్, శాంతయ్య, నరేష్, టి ఎన్ జి ఓ ఎస్ జిల్లా అధ్యక్షులు వెంకటరెడ్డి, కార్యదర్శి నాగరాజు, బీసీ సంఘం నాయకులు, పద్మశాలి సంఘం నాయకులు షేర్ల రాములు, లక్ష్మి నర్సింలు, చాట్ల రాజేశ్వర్, సబ్బాని హరి, అవధూత నరేందర్ జిల్లా అధికారులు మరియు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం. సామాన్యుల పై తగ్గనున్న పన్ను భారం - మున్సిపల్ చైర్మన్ రఫాని



**చిలకలూరిపేట సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్ ) :** మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు జరిగిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ సవరించిన జీఎస్టీ ద్వారా సామాన్యులపై భారం తగ్గించిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం. ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సామాన్యులపై పన్ను భారం పడుతూనే ఉంది. సవరించిన జిఎస్టి విధానాల వల్ల ప్రజలకు నిత్యవసర సరుకులతో పాటు అనేక రకమైన వస్తువుల పై ధరలు తగ్గాయి దీనివలన ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది. వినియోగదారులకు సరుకులు, సేవల అసలు ధర ం పన్ను అనే తేడా స్పష్టంగా తెలుస్తుంది. ముందుగా ఒకే వస్తువుపై దశలవారీగా పన్నులు వేసేవారు (ఉత్పత్తి, హోల్‌సేల్, రీటైల్ స్థాయిల్లో). జీఎస్టీలో ఆ డబుల్ టాక్సేషన్ తొలగిపోవడంతో వస్తువుల ధరలు తగ్గాయి. ఫలితంగా వినియోగదారుడు సరుకులు తక్కువ ధరకు కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. ఈ జీఎస్టీ గురించి ప్రజలకు ధరల్లో వచ్చిన మార్పుల గురించి ప్రతి షాపులో అమలుపరుస్తున్న జిఎస్టి వివరములను ఆయా షాపుల ముందు ధరలను ప్రదర్శించేలా చర్యలు తీసుకునేలా శాసనసభ్యులు ప్రతిపాటి పుల్లారావు తో చర్చించి అమలుపరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ జిఎస్టి సుజాత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

# జాయింట్ యాక్షన్ టీమ్ దాడులతో గంజాయి పట్టివేత







**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** జాయింట్ యాక్షన్ టీమ్ వరస దాడులతో గంజాయి బాబులు వెన్నులో వణుకు పుడుతుంది బాపట్ల ఎస్ బి సిఐ రాంబాబు ఆధ్వర్యంలో పోలీసుల జాయింట్ ఆపరేషన్ లో పూరి - తిరుపతి వెళ్లే ట్రైన్ లో 9 ప్యాకెట్ లలో 16 కేజీల గంజాయిని పట్టుకొని ఇద్దరు అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈ జాయింట్ ఆపరేషన్లో బాపట్ల ఎస్బి సిఐ రాంబాబు బాపట్ల పట్టణ పోలీసులు బాపట్ల జి ఆర్ పి చీరాల జి అర్ పి డాగ్ స్క్వాడ్ టీం బాపట్ల ఆర్పిఎఫ్ పోలీసులు ఈగల్ టీమ్ ఈ దాడుల్లో పాల్గొన్నారు

## పేట్రేగి పోతున్న ఇసుక మాపియా పై  ఉక్కుపాదం.

విచ్చలవిడిగా ఆరుకులో ఇసుక నిలువలు.

అక్రమ ఇసుక నిలువలను సాహించేది లేదు:-తహసీల్దార్ త్రివేణి.

**డుంబ్రిగూడ,అఖండ భూమి న్యూస్:** అల్లూరి జిల్లా, డుంబ్రి గూడ మండల కేంద్రంలో ఎటువంటి అనుమతులు పొందకుండా ఇసుక నిలువలు చేసి విక్రయిస్తే ఎంతటి వారైనా సహించేది లేదని డుంబ్రిగూడ మండల తహసీల్దార్ త్రివేణి అన్నారు. మండలంలోని అరకు సంత గ్రామంలోని ఓ ప్రాంతంలో ఇసుక నిల్వలు చేస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న తాసిల్దార్ శనివారం ఇసుక నిల్వ ప్రాంతాలను పరిశీలన సమీక్షలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో అరకు సంత గ్రామములోని ఓ ప్రాంతంలో ఇసుక నిల్వ చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న తాహ సిల్దార్ నిలువ ఇసుకపై ఆరా తీశారు. పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు ఇసుక అక్రమ నిల్వలను అరికట్టే యోచనలో దాడులు నిర్వహించిన తహసీల్దార్ నిలువ ఇసుకపై ప్రత్యేక విచారణ జరపాలని మండల గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తహసీల్దార్ స్థానిక విలేకరులకు ప్రకటనలో తెలిపారు. అక్రమ నిలువ ఇసుకను ప్రస్తుతం మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న గిరిజన సంక్షేమ శాఖ ప్రభుత్వ  భవన నిర్మాణాలకు వినియోగించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించినట్టు ఆమె పేర్కొన్నారు. ఏది ఏమైనప్పటికీ భవిష్యత్తులో  అనుమతులు పొందకుండా ఇసుక నిల్వలు చేపడితే సహించేది లేదని ఈ నేపథ్యంలో రవాణా వాహనాలను సీజ్ చేయడంతో పాటు వాహన యజమానులపై శాఖపరమైన చర్యలు తీసుకోక తప్పదని తాహ సిల్దార్ చెప్పారు. అక్రమ ఇసుక నిలువ ఏడు యూనిట్లు ఉన్నట్లు ఆమె చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు,వీఆర్వో,వీఆర్ఏలు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో జిఎస్టిపై అవగాహన పెంచాలి.

ఎంపీడీవో  బాలమురళీకృష్ణ అదేశాలు.





**కొయ్యూరు, అల్లూరి జిల్లా సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించిన జీఎస్టీపై  ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఎంపీడీవో బాల మురళీకృష్ణ అన్నారు. కొయ్యూరు మండలంలోని రావాణాపల్లి, బంగారంపేట, అంతాడ గ్రామ సచివాలయాలను ఎంపీడీవో సందర్శించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు ఆరోగ్యం పై అడిగితెలుసుకున్నారు. సిబ్బంది పనితీరు పై అడిగితెలుసుకున్నారు. ఆయా కార్యాలయాల్లో రికార్డులను తానికి చేశారు.అనంతరం ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల కొన్ని నిత్యావసర వస్తువులు, ఇతర వినియోగ వస్తులపై ప్రజలకు ప్రయోజనకరంగా ఉండే విధంగా తగ్గించిన ధరలపై జీఎస్టి పై సచివాలయం సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. అంతాడ గ్రామంలో ఎంపీడీవో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం తగ్గించిన ధరలపై నియంత్రణ జీఎస్టీ పై ఆయా గ్రామాల్లో కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రత్యేక క్యంపెనింగ్ పై సిబ్బందికి సూచనలు చేశారు. అలాగే గ్రామాల్లో పి.4 అమలు విధానం దీనిపై తక్షణమే సిబ్బంది చెయ్యాల్సిన పనులపై వివరించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ కార్యదర్శి జి. అప్పారావు, బంగారంపేట , గోవింద, అనంతలక్ష్మి, నదింపాలెం శ్యామ్ కుమార్, రావణాపల్లి ఎస్. రజనీ తో పాటు సర్పంచ్ లు రాజ్ కు మారి, వెంకటలక్ష్మి, రాము తదితరులు పాల్గొన్నారు.

### వైద్య విద్య పేద విద్యార్థుల దగ్గరికి చేరాలన్న ఆశ: కూటమి ప్రభుత్వ పి.పి.పి విధానం వ్యతిరేకంగా వైసిపి లీగల్ సెల్ నేతలు, న్యాయవాదుల ఆందోళన రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందుగా



**రంపచోడవరంనియోజకవర్గం, సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** శనివారం నాడు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసిపి) లీగల్ సెల్ నాయకులు, పలువురు న్యాయవాదులు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పబ్లిక్-ప్రైవేట్ పార్ట్నర్షిప్ (పీ పీ పీ) విధానంను వ్యతిరేకిస్తూ ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. రంపచోడవరం నియోజకవర్గ లీగల్ సెల్ నాయకులు పండా సిద్ధార్థ దొర నేతృత్వంలో, వైసిపి లీగల్ సెల్ నాయకులు వినతిపత్రాన్ని సబ్ కలెక్టర్కు సమర్పించారు. వారు ఆందోళన సందర్భంగా పేర్కొన్న ప్రధాన అంశాలు: కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరచే పీ.పీ.పీ విధానం ద్వారా, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు వైద్య విద్యను చేరడం కష్టం అవుతుంది. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసి, వైద్య విద్యను పేద విద్యార్థుల దగ్గరికి తీసుకువచ్చే ప్రయత్నం జరిగింది. ప్రస్తుత ప్రభుత్వానికి సూచన: ఈ పీ.పీ.పీ. విధానాన్ని వెనక్కి తీసి, ప్రభుత్వ ఆధీనంలో మెడికల్ కాలేజీల అభివృద్ధి చేసి, పేద, గిరిజన మధ్యతరగతికి చెందిన విద్యార్థులకు ఉపయుక్తమైన అవకాశాలు సృష్టించాలి. లేకపోతే, పేద విద్యార్థుల వైద్య విద్య కలలు ఎడమవుతాయి అని హెచ్చరించారు. రంపచోడవరం నియోజకవర్గ లీగల్ సెల్ నాయకులు, పండా సిద్ధార్థ దొర, మరియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లీగల్ సెల్ నాయకులు, న్యాయవాదులు ప్రభుత్వాన్ని విద్యార్థుల సంక్షేమాన్ని కాపాడే విధానాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## ముద్రగడ పద్మనాభం ను కలిసిన  సోమశేఖర్



**శంఖవరం: సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** కిర్లంపూడి లో మాజీ మంత్రి వైసిపి పిఏసి సభ్యులు ముద్రగడ పద్మనాభం ను రిటైర్డ్ ఎస్పి పిట్టా సోమశేఖర్ శనివారం ఆయన నివాసంలో కలిశారు. ముద్రగడ ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలకు సేవలందించాలన్నారు. ముద్రగడ పద్మనాభం తో ఉన్న  అనుబంధం మరవలేనిదన్నారు. వైసిపి నాయకులు చల్లా ప్రభాకర్ మాట్లాడుతూ  నీతి నిజాయితీ గల నాయకుడు ముద్రగడ పద్మనాభం లాంటి వ్యక్తి త్వరగా కోలుకొని ప్రజలకు సేవలు అందించాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గౌతు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వేద మంత్రాల నడుమ మోదకొండమ్మ ఆలయ సింహద్వారం ఏర్పాటు

30 ఆలయాలకు పూజా సామాగ్రి పంపిణీ

ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్





**కొయ్యూరు అల్లూరి జిల్లా సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని పెదమాకవరం గ్రామ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ మోదకొండమ్మ తల్లి ఆలయంలో గర్భగుడి సింహద్వారం అమిర్చే  కార్యక్రమాన్ని స్థిరవారం శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో కృష్ణదేవిపేట కు చెందిన శ్రీ కామాక్షి వీరబ్రహ్మేంద్ర వడ్రంగి పనివాళ్ల సంఘం తరపున సామకూర్చిన సింహద్వారాన్ని వేద మంత్రాల నడుమ డివిడి ప్రసాద్ గౌరీ దంపతులతో పాటు పలువురు భవాని మాల ధారణ భక్తులు, వడ్రంగుల సంఘ ప్రతినిధులు పూజా కార్యక్రమాలు నిర్వహించి శాస్త్రోక్తంగా గర్భగుడి కి అమర్చారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సుమారు 30 మంది గిరిజన ప్రాంత అర్చకులకు ధూప దీప నైవేద్యాలకు వీలుగా పూజా సామాగ్రిని అందజేశారు. దేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా  పలువురు వృద్ధులకు మహిళలకు ప్రసాద్, గౌరీ దంపతుల ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంపర శివకుమార్, ధన్యంరాజు పద్మరాజు, పాడేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మచ్చులు మంగతల్లి, మోదకొండమ్మ తల్లి ఆలయ నిర్మాణ స్థలదాత ర్యాలి.ప్రసాద్, వలసంపేట డీలర్ వెంకటరమణ, మాజీ సర్పంచ్ లోత అప్పలకొండ, కృష్ణంరాజు తదితర పలువురు పాల్గొన్నారు.

## మైనారిటీల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించే నేత ప్రత్తిపాటి పుల్లారావు ...

అసత్యాలు అవాకులు చవాకులు పేలితే తగిన మూల్యం చెల్లించవలసి వస్తుంది..

టీడీపీ మైనార్టీ నేతల హెచ్చరిక



**చిలకలూరిపేట సెప్టెంబర్ 27( అఖండ భూమి న్యూస్):** ముస్లిం మైనారిటీ వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తూ, వారి జీవన ప్రమాణాలను గత రెండు దశాబ్దాలుగా మెరుగుపరచి వారికి రాజకీయ గుర్తింపును నియోజకవర్గ వ్యాప్తంగా తెచ్చిన మాజీ మంత్రివర్యులు, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు వంటి నాయకునిపై అవాకులు, చవాకులు పేలితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదాను తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ నేతలు హెచ్చరించారు. నిన్న అసెంబ్లీ సమావేశాల సందర్భంగా జాన్ సైదా అనే కాంట్రాక్టర్ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా పురపాలక సంఘాలకు సరఫరా చేసిన వస్తువులకు సంబంధించిన కాంట్రాక్ట్ లో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పాడటం జరిగిందని, దానిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తే, సదరు అంశాన్ని తప్పుదోవ పట్టించాడానికి నిన్న జాన్ సైదా చేసిన ప్రెస్ మీట్ కు సంబంధించిన పలు అంశాలపై నేతలు స్పందించడం జరిగింది. ఈ రోజు పేట పట్టణంలో ట్రాన్స్ పోర్ట్, మెకానికల్, ఆటోమొబైల్స్, ఓల్డ్ బారన్, రియల్ ఎస్టేట్, ఫ్రూట్స్, గ్రావెల్ సరఫరా వంటి రంగాలలో ముస్లిం మైనారిటీ వర్గాలకు చెందిన పలువురు ఉన్నత స్థానాలలో ఉన్న సంగతి బహుశా ఈ జాన్ సైదా కు తెలియకపోవచ్చునని, పేట నియిజకవర్గంలో ప్రతీ ఒక్కరూ స్వేచ్ఛగా వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారని, గత 26 సంవత్సరాలుగా ఏ ఒక్క వ్యాపారీ ప్రత్తిపాటి పుల్లారావు వల్ల ఇబ్బంది పడిన సందర్భం లేదని, నీకు దమ్ము ఉంటే ఒక్క వ్యాపారి చేత ఈ పాతికేళ్లలో ఏం ఇబ్బంది పడ్డారో చెప్పించాలని నేతలు సవాల్ విసిరారు. పేటవైస్సార్సీపీ సీటును ఆశించి, కేవలం గుర్తింపు కోసం నాడు జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ పేరుతో ఒక సంస్థను పెట్టి, 4మసీదులకు, 2చర్చీలకు చందాలు ఇచ్చి, ఏదో పేట నియోజకవర్గాన్ని ఉద్ధరించడానికి వచ్చినట్లు మాట్లాడితే, ప్రజలు పిచ్చివాళ్ళు కారని నేతలు తెలిపారు. మరి 2024 పేట సీటును ప్రకటించిన నాటి నుండీ నీ సేవా కార్యక్రమాలు ఎటు పోయాయాని నేతలు ప్రశ్నించారు. సంవత్సర కాలంగా నా సంస్థ పై అసెంబ్లీ లో ప్రత్తిపాటి మాట్లాడుతున్నారని చెబుతున్నావు, మరి వందల కోట్ల ప్రజా ధనాన్ని కొందరు ఉన్నత అధికారులను అడ్డం పెట్టుకుని నువ్వు బినామీగా ఉండి దోచుకుంటే, బాధ్యత గల శాసన సభ్యునిగా ఈ రాష్ట్ర ప్రజలకు తెలియజేసి, నీ అవినీతి పై ప్రశ్నించడం తప్పు అనే హక్కు నీకు ఎక్కడ ఉంది అని నేతలు ప్రశ్నించారు. నువ్వు ఆర్థికంగా ఎదిగితే ఎవడికి నష్టం అని నేతలు సూటిగా ప్రశ్నించారు. ప్రత్తిపాటి పుల్లారావు మిమ్మల్ని ఏదో డబ్బులు డిమాండ్ చేశారని నిందారోపణలు చేస్తున్నావు, దమ్ము ఉంటే ఎక్కడ మిమ్మల్ని డబ్బులు అడిగారో నిరూపించాలని,అలా నిరూపిస్తే మేము రాజకీయ సన్యాసం తీసుకుంటామని, నిరూపించలేకపోతే, నువ్వు ప్రత్తిపాటి పుల్లారావు కు బహిరంగ క్షమాపణలు చెప్పడానికి సిద్ధంగా ఉండాలని నేతలు సవాల్ విసిరారు. మీరే నాణ్యమైన వస్తువులు సరఫరా చేసి ఉంటే ఇంత ఉలుకు ఎందుకని ప్రశ్నించారు. నువ్వు రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర మిషన్ పేరిట చేసిన పనులలో ఎంత అవినీతి చేసావో అన్నీ ఆధారాలు ఉన్నాయని, త్వరలో వాటిని బయటపెట్టనున్నామని నేతలు తెలిపారు. ఒక ముస్లిం మైనారిటీ వ్యక్తి గా నీకు నిజాయితీ ఉంటే, నువ్వు చేసిన పనులు మీద న్యాయ విచారణ చేయించుకుని, నీ నిజాయితీ నిరూపించుకోవాలని, అంతే గానీ అవినీతి కార్యక్రమాలు చేసి, మతాన్ని అడ్డు పెట్టుకుంటే చూస్తూ సహించబోమని నేతలు తెలియజేసారు. మైనారిటీలను ప్రత్తిపాటి పుల్లారావు తన గుండెల్లో పెట్టుకుని ఆదరించాడని, దానికి నిలువెత్తు సాక్ష్యాలు గా నేడు మార్కెట్ యార్డు చెర్మన్, మున్సిపల్ చైర్మన్ , పార్టీ అధ్యక్షులు వంటి ప్రతిష్టాత్మక  పదవులు నిర్వహిస్తున్న మేమే ఉదాహరణ అని షేక్ కరీముల్లా, షేక్ రఫానీ, పఠాన్ సమద్ ఖాన్ లు తెలియజేశారు.

## ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరుకు బదులు వరదనీరును అందించిన ప్రజాపనులశాఖ అధికారి కాళ్ల నాగరాజు

**యానాం సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** యానం నియోజవర్గ ప్రజలకు శుక్రవారం సాయంత్రం 5గం నుండి 6 గం వరకూ మరియు శనివారం ఉదయం 6-30 నుండి 7-30 ని వరకు రావలసిన తాగునీరు రాక ఇబ్బందులు పడ్డ ప్రజలు.. ప్రజాపనుల శాఖ అధికారులు వాళ్లకు ఇష్టం వచ్చినప్పుడు-నచ్చినప్పుడు శనివారం ఉదయం 8-30 నిమిషాలకు తాగునీరును ఇవ్వడం జరిగినదని అదికూడా వరదనీరును పోలిన దుర్వాసనతో ఉన్న త్రాగునీరును అందించిన ప్రజా పనులశాఖ అధికారి కాళ్ల నాగరాజు..ఈ నాగరాజుకి ప్రజలకు అందించే త్రాగునీరు సరఫరాలో త్రాగునీరు-రంగుమారి వరదనీరును పోలిన నీరు దుర్వాసనతో వస్తుందని ప్రజలు పలుమార్లు తెలిపారని,ప్రజలు గగ్గోలు పెడుతూ కలుషిత నీటిని తాగేందుకు ప్రజలు భయపడుతున్నారని కలుషితనీరు తాగడం వలన అనారోగ్యం బారినపడుతున్నారని మరియు గతంలో యానాం నియోజకవర్గంలో చాలామంది ప్రజలు కలుషితమైన తాగునీరు త్రాగుతూ చాలామంది ప్రజలు క్యాన్సర్ రోగంతో ఉన్నారని ఊహాగానాలు ఉన్నాయని పలువురు ప్రజలు కాళ్ళ నాగరాజుకు తెలుపారని,ప్రజల ఆరోగ్యాలపట్ల ఏమాత్రం కాళ్ల నాగరాజుకు శ్రద్ధలేదని, పైస్థాయి అధికారుల నుండి కింద స్థాయి అధికారుల వరకు ఒకేవిధానంలో యానంలో పనిచేస్తున్నారని, యానం నియోజకవర్గం ప్రజలు ఆవేదన వ్యక్తం చేసారు...యానం నియోజకవర్గంలో అనేక ప్రాంతాలలో కలుషిత మౌతున్న త్రాగునీటిపై ప్రజలు అనేకమార్లు ప్రజాపనుల శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా కనీసం దానిని నివారించే దిశగా చర్యలు కూడా తీసుకోలేని స్థితిలో ఈ అధికారులు ఉన్నారని యానంలో పాలనాయంత్రాంగం ఉన్నదా?? నిదరపోతున్నదా?? అనే అనుమానం లేకపోలేదని యానాంలో ఉన్న ప్రభుత్వ అధికారులు ప్రజాసమస్యలపై స్పందించకుండా ఏ.సీ రూములకే పరిమితమౌతూ మా- మామూళ్ళు మాకుఇస్తే చాలు ప్రజలు ఏమైపోతే మాకెందుకు అన్నట్టుగా అధికారులు ఉన్నారని,ప్రజలపట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి లేని అధికారులను శిక్షించే విధంగా జీవోలు కేంద్ర ప్రభుత్వం తీసుకురావాలని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.



## ఇంటి వద్దకే స్మార్ట్ కార్డులు



తహసిల్దార్ ఎస్ .రవి

**తుగ్గలి సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని కార్డుదారులకు ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా స్మార్ట్ కార్డులుఅందిస్తున్నారని వాటిని లబ్ధిదారుల గుమ్మం వద్దకే అందిస్తామని తహసిల్దార్ ఎస్. రవి అన్నారు. శనివారం తహసిల్దార్ ఎస్. రవి తుగ్గలి లో స్మార్ట్ కార్డులను విడుదల చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఎస్ రవి మాట్లాడుతూ మండలంలో పాత రేషన్ కార్డులను మార్పు చేసి, వాటి స్థానంలో కొత్త డిజిటల్ రేషన్ కార్డులను జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.ఈ స్మార్ట్ డిజిటల్ కార్డులలో రేషన్ కార్డుదారుని పేరు, కార్డు నెంబర్, రేషన్ షాప్ నెంబర్ మరియు ఫోటోతో పాటు క్యూఆర్ కోడ్ ఉంటుందన్నారు. లబ్ధిదారులు కార్డు పై ముద్రించిన క్యూఆర్ కోడ్ స్కాన్ చేసినచో, కుటుంబసభ్యుల పేరు, లింగం. వయస్సు, సంబంధం, ఈ కేవైసీ స్థితి, రేషన్ కేటాయింపు, రేషన్ తీసుకున్న సరుకుల వివరాలు ఉంటాయన్నారు.రేషన్ షాపులలో కొత్తగా ప్రవేశపెట్టిన డిజిటల్ ఈ-పాస్ పరికరాల ద్వారా ఈ కార్డులను ఉపయోగించి సరుకులు సులభంగా పొందవచ్చు అన్నారు .కొత్త రేషన్ కార్డులు ఏటీఎం కార్డు సైజులో ఉండడం వలన కార్డు దారులు వీటిని సులభంగా తమ వద్ద భద్ర పరచుకోవచ్చు అన్నారు. ఇవి ప్లాస్టిక్ తో తయారు చేయబడినందున ఎక్కువ కాలం మన్నికగా ఉంటాయన్నారు. ముఖ్యంగా, ప్రభుత్వం ఈ కార్డులను పూర్తి ఉచితంగా అందజేస్తుందన్నారు.మొదటగా ఈ కార్డులు ను అక్టోబర్ 1వ తేది వరకు సచివాలయ సిబ్బంది ద్వారా ఇండ్ల వద్దనే పంపిణీ చేస్తామని అనంతరం మిగిలిన కార్డులను అక్టోబర్ 2వ తేదీ నుండి సంబందిత రేషన్ షాపు డీలర్ల ద్వారా కూడా ఉచితంగా అందజేయబడతాయన్నారు. కాబట్టి, కార్డుదారులు ముందుగా సచివాలయ సిబ్బంది ద్వారా, లేదా తర్వాత సంబంధిత రేషన్ షాపు డీలర్ల ద్వారా తమ కొత్త డిజిటల్ రేషన్ కార్డులను పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సుదర్శనం సీనియర్ అసిస్టెంట్ సుధాకర్ రెడ్డి, ఆర్ ఐ వెంకటరాముడు వీఆర్వో నవీన్ పటేల్ రెడ్డి, రేషన్ షాప్ డీలర్ల సంఘం అధ్యక్షులు పగిడిరాయి సుంకన్న, డీలర్ల సంఘం నాయకులు ఎర్రగుడి చంద్రశేఖర్ యాదవ్,మామిల్ల కుంట డీలర్ తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమంలో చంద్రబాబు కాలంతో పోటీపడుతున్నారు : ప్రత్తిపాటి

సూపర్ సిక్స్ సూపర్ హిట్ అవడంతో వైసీపీకి నిద్రలేని రాత్రులు

జగన్ పాలన ప్రజలకు పీడకలగా మిగిలితే...

చంద్రబాబు సుపరిపాలన సుఖసంతోషాలు, స్వేచ్ఛా స్వాతంత్ర్యం తీసుకొచ్చింది.

సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంశంపై శాసనసభలో జరిగిన లఘుచర్చలో మాజీమంత్రి ప్రత్తిపాటి.



**చిలకలూరిపేట సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** సూపర్ సిక్స్ సూపర్ హిట్ అవడంతో వైసీపీ నిద్రలేని రాత్రుళ్లు అనుభవిస్తోందని, గత ఐదేళ్ల పాలన ప్రజలకు పీడకలగా మిగిలిందని, సమస్త వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని, అలాంటి స్థితి నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించడానికి చంద్రబాబుకు 15 నెలలు పట్టిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం శాసనసభలో 'సూపర్ సిక్స్ %-% సూపర్ హిట్' అన్న అంశంపై చేపట్టిన లఘుచర్చలో ఆయన మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధికోసం ముఖ్యమంత్రి చంద్రబాబు కాలంతో పోటీపడుతూ.. ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగుతున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజల అంచనాలకు మించి కూటమిప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి అభివృద్ధి, సంక్షేమమనే జోడు గుర్రాలపై సవారీ చేస్తోంది. జగన్ రెడ్డి అంతగా ఆర్థిక విధ్వంసం చేసినా ఇన్ని పథకాలు.. సకాలంలో ఎలా అమలుచేస్తున్నారని ప్రజలు కూడా ఆశ్చర్యపోతున్నారని ప్రత్తిపాటి చెప్పారు.

### పింఛన్1000 పెంచడానికి జగన్ కు ఐదేళ్లు పడితే..

ఐదేళ్లలో జగన్ పెంచలేని సామాజిక పింఛన్లను చంద్రబాబు కేవలం 5 రోజుల్లోనే పెంచాడని, రూ.3వేల నుంచి రూ.4వేలకు పెంచిన ఘనత ఆయనదేనని ప్రజలే చెబుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. జగన్ కు రూ.1000 పెంచడానికి ఐదేళ్లు పట్టిందన్నారు. 64 లక్షల మందికి కేవలం పింఛన్లకే 15నెలల్లో రూ.45వేల కోట్లు పంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిదని ప్రత్తిపాటి కొనియాడారు. పింఛన్ల పెంపులో జగన్ మాటలకు పరమితమైతే, చంద్రబాబు చేతల్లో నిరూపించాడని ప్రజలే చెప్పుకుంటున్నారన్నారు.

### తల్లికి వందనం అమలుతో కూటమిప్రభుత్వం సరికొత్త చరిత్ర..

తల్లికి వందనం పథకం అమలుతో కూటమి ప్రభుత్వం సరికొత్త చరిత్ర సృష్టించిందని, గతంలో జగన్ ఇంట్లో ఇద్దరు పిల్లలుంటే కేవలం ఒక్కరికే అమ్మఒడి ఇచ్చి మోసగించాడన్నారు. ఆ సొమ్ముకూడా తర్వాత నాన్నబుడ్డి పేరుతో రూ.30వేలకోట్లు తిరిగి తనఖజానాకే చేర్చాడన్నారు. కానీ నేడు యువ నాయకుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో 64 లక్షల మంది విద్యార్థులకు ఒకేరోజు తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేయడం జరిగిందన్నారు.

### అన్నదాతా సుఖీభవ కింద 47లక్షల రైతాంగానికి పెట్టుబడి సాయం

అన్నదాతా సుఖీభవ కింద  ఇప్పటికే ప్రభుత్వం రూ.7వేల తొలివిడత సాయం రైతులు ఖాతాల్లో వేసిందని, మిగిలిన సొమ్మును కూడా త్వరలోనే జమచేస్తుందని ప్రత్తిపాటి చెప్పారు. ఏడాదికి రూ.20వేల పెట్టుబడి సాయం 47 లక్షల మంది రైతాంగానికి ప్రభుత్వం అందచేస్తోందన్నారు.

### స్త్రీశక్తి పథకం మహిళలకు ఎంతో ఉపయోగపడుతోంది.

స్త్రీ శక్తి పథకం కింద  ఇప్పటికే 5కోట్ల మంది బస్సుప్రయాణాన్ని వినియోగించుకున్నారని,  ఏటా ఆర్టీసీపై రూ.2వేలకోట్ల భారం పడుతోందన్నారు. ఈ పథకం వల్ల ఉపాధి, ఉద్యోగాలు చేసుకునే మహిళలకు మంచి లబ్ధి కలుగుతోందన్నారు.

### కేవలం 150 రోజుల్లో మెగాడీఎస్సీ అమల్లో లోకేశ్ కృషి అసామాన్యం..

మెగా డీఎస్సీని సాకారం చేయడం ద్వారా ప్రభుత్వం వేల కుటుంబాల్లో దసరా పండుగ సంతోషాన్ని ముందే తీసుకొచ్చిందన్న ప్రత్తిపాటి, నియామకపత్రాలు అందుకున్న అభ్యర్థుల కళ్లల్లోని ఆనందమే అందుకు నిదర్శనమన్నారు. కేవలం 150 రోజుల్లోనే డీఎస్సీని పారదర్శకంగా అమలు చేయడంలో మంత్రి లోకేశ్ కృషి అసామాన్యమని, డీఎస్సీ నిర్వహణకు అడ్డుపడుతూ న్యాయస్థానాల్లో వేసిన 100కు పైగా పిటిషన్లను పరిష్కరించి మరీ నూతన ఉపాధ్యాయుల కల నిజం చేశాడని ప్రత్తిపాటి తెలిపారు

### జగన్ పేదల నోటికాడ కూడు తీస్తే.

204 అన్నా క్యాంటీన్ల ఏర్పాటుతో ప్రభుత్వం పేదల కడుపు నింపుతోందని, రెక్కాడితే గానీ డొక్కాడని ఎందరో కూలీలకు ఈ క్యాంటీన్లు ఎంగానే ఉపయోగపడుతున్నాయని ప్రత్తిపాటి తెలిపారు. జగన్ రెడ్డి పేదల నోటివద్ద కూడు లాగేసి క్షమించరాని తప్పు చేశాడన్నారు. అధికారంలోకి వచ్చీ రాగానే చంద్రబాబు పేదల ఆకలి బాధ తీర్చాడన్నారు.  పథకాల్లో అమల్లో భాగంగా అతి త్వరలోనే ప్రభుత్వం వాహనమిత్ర పథకం కింద ఆటోడ్రైవర్లకు ఒక్కొక్కరికి రూ.15వేలు అందించనుందన్నారు. పథకాలే కాకుండా వర్గాల వారీగాప్రజలకు పలురకాల రాయితీలు, సబ్సిడీలు అందిస్తున్న ఘనత కూటమిప్రభుత్వానిదని బీసీలకు గృహ నిర్మాణం కోసం రూ.50 వేలు, సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు రూ.98 వేల వరకు సబ్సిడీ అందిస్తోందన్నారు.

### ప్రజాప్రభుత్వ పనితీరుకు నిదర్శనం

రాష్ట్రాభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం పూర్తి సానుకూలతతో ఉందని, వేగంగా జరిగే పనులే అందుకు నిదర్శమని ప్రత్తిపాటి తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో 13,326 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించడం ప్రపంచ రికార్డ్ అని ప్రత్తిపాటి తెలిపారు.  పంచాయతీల్లో మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం వేగంగా పనిచేయడం సామాన్య విషయం కాదని ప్రత్తిపాటి పేర్కొన్నారు.  ముఖ్యమంత్రి అమలు చేసిన యూనివర్సల్ హెల్త్ పాలసీ, రూ.25లక్షల ఆరోగ్యబీమా అందించడం పేదలకు వరమన్నారు. దేశవిదేశాల్లోని పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడానికి తొలుత ఏపీకే ప్రాధాన్యత ఇస్తున్నారని, దానికి కారణం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్న బ్రాండే నిదర్శనమన్నారు. రాష్ట్రానికి రూ.10 లక్షలకోట్ల పెట్టుబడులు రావడం జరిగిందన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పన  కూడా ప్రభుత్వం త్వరలోనే సాధ్యం చేస్తుందని,  ఇప్పటికే 7లక్షల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. పోలవరం-అమరావతి నిర్మాణ పనులు రెట్టింపు స్పీడ్ తో జరుగుతున్నాయని, బాధ్యతాయుతమైన ప్రజా ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుందని ప్రత్తిపాటి సభసాక్షిగా స్పష్టంచేశారు.

# హెచ్చరిక "ధార్ గ్యాంగ్" తూర్పుగోదావరి గ్రామాల్లో దాడులకు తెగిస్తుంది ప్రజలు రాత్రి సమయంలో అప్రమత్తం






**గోకవరం సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం మరియు పరిసర ప్రాంతాల్లో రాత్రి సమయాల్లో ప్రజలు ఒంటరిగా తిరగకుండా గోకవరం పోలీస్ స్టేషన్ హెచ్చరిస్తోంది. ముఖ్యంగా అర్ధరాత్రి సమయంలో ఎవరైనా తలుపు తీయవద్దని, ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 112 లేదా 9440904830 నంబర్లను డయల్ చేయమని ఎస్.ఐ. పవన్ కుమార్ సూచించారు. పోలీసుల సమాచారం ప్రకారం, మధ్యప్రదేశ్ నుండి వచ్చిన "ధార్ గ్యాంగ్" తూర్పుగోదావరి జిల్లా పరిసర గ్రామాలలో రోబరీలు, దొంగతనాలకు పాల్పడుతోంది. ఈ గ్యాంగ్ ముఖ్యంగా గ్రామాల శివారు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుంటోంది.

**చివరి దోపిడీల వివరాలు**

18/09/2025 రాత్రి %-% నెల్లూరు జిల్లా 2 టౌన్ ఏరియాలో ఇంటి దొంగతనం

23/09/2025 రాత్రి %-% కాకినాడ జిల్లా పత్తిపాడులో గోల్డ్ షాప్ దొంగతనం

24/09/2025 రాత్రి %-% తూర్పుగోదావరి జిల్లా నల్లజర్లలో ఇంటి రాబరీ

26/09/2025 రాత్రి %-% తూర్పుగోదావరి తణుకు ప్రాంతంలో దొంగతనం

ఈ గ్యాంగ్ పగలు ప్రాంతాలను పరిశీలించి, రాత్రి సమయంలో 4%-%5 మంది కలిసి ఇంట్లలో చొరబడుతున్నారు. దొంగతనం కోసం ఇంట్లో ఉన్న బంగారం, డబ్బు మరియు ఇతర విలువైన వస్తువులను ఎత్తుకెళ్తున్నారు. అడ్డుకునే కుటుంబ సభ్యులపై కూడా దాడులు చేస్తూ ఉంటారని పోలీసులు చెప్పారు.

పోలీసులు ప్రజలకు సూచిస్తున్నారు

1) రాత్రి ఒంటరిగా బయటకు తిరగవద్దు

2) అర్ధరాత్రి తలుపు తీయవద్దు

3) అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 112 లేదా 9440904830కి ఫోన్ చేయాలి

**గోకవరం పోలీస్ స్టేషన్**

ప్రజలను అప్రమత్తంగా ఉండమని, ఏవైనా అనుమానాస్పద పరిస్థితులు తక్షణమే పోలీసులకు తెలియజేయమని కోరింది.

# పెచ్చెరువులో చెంచు గిరిజన కుటుంబాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**పెచ్చెరువు, (శ్రీశైలం సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలా తలమానికమైన,పెచ్చెరువు.లో ఉంటున్న.చెంచు గిరిజన కుటుంబాలు.ఇల్లు నిర్మాణం చేసుకునేందుకు అటవీ శాఖఅధికారులు పర్మిషన్ ఇవ్వాలి.కొమరం భీం ఆదివాసిచెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు ఆశీర్వాదం. అటవీ శాఖ ఉన్నతాధికారులను కోరారు శ్రీశైలం నియోజకవర్గం పరిధిలో. పెచ్చరు వుచెంచు గిరిజన గూడెంలో కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌర. అధ్యక్షుడు వై ఆశీర్వాదం వారి బృందం పెచ్చరువు,చెంచుగిరిజనగూడెంలో నివసిస్తున్న, వారిని కలిసి వారి సమస్యలపై అడిగి తెలుసుకోగా గూడెం ఈటీడీఏ ప్రెసిడెంట్ అంకన్న మాట్లాడుతూ.అటవీ శాఖ నుండి మాకు అడవి హక్కుల చట్టం కింద మా 120 కుటుంబాలకు ,అప్పట్లో ఇళ్ల పట్టాలు మంజూరు చేశారని. ఇల్లు నిర్మించుకోవాలంటే.ప్రభుత్వం మాకు.ఇల్లు రోడ్లు మంచినీటి సదుపాయం కరెంటు. కనీస వసతులు వస్తాయి అయితే ఫారెస్ట్ అధికారులు. అనుమతి.ఈయకపోవడం వలన గత 60 ?ఏళ్లుగా పూరి గుడిసెల్లో నివాసముంటుందామని, ఒక డిఎఫ్ కట్టుకోమని అనుమతులు ఇస్తే ఇంకొక ఆయననిరాకరిస్తున్నారని.?వారు ఆవేదన వ్యక్తం చేశారు. భూమికి పట్టా ఉన్నప్పటికీ బాగు చేసుకోవడానికి అనుమతులు ఇవ్వలేదని.అడవి ఉత్పత్తులపై ఉగాది, శివరాత్రిపండగల,సందర్భంగా.వ్యాపారాలు చేసుకుని దాచుకున్న సొమ్ముతో సంవత్సరం మొత్తంజీవనాన్నికొనసాగిస్తున్నామని.మా గుడిసెల చుట్టూవిపరీతమైనపిచ్చి మొక్కలు మొలడం వల్లమలేరియా టైఫాడు డెంగు లాంటివ్యాధులతో ఇబ్బందులు పడుతున్నామని. వైద్య సేవల కోసం పోవాలంటే ఎటుపోవాలన్నా 30 కిలోమీటర్ల పైనే ఉంటుంది,? పోవాలంటేరాత్రి వేళలో వర్షాలు కు కురిసిన సమయాలలో సోలార్ దీపాలు పనిచేయడంలేదనిగుడిషకుఒక సోలార్ దీపం కూడా లేదని.వారు ఆవేదన వ్యక్తం చేశారు వీరి సమస్యలపై.జిల్లా కలెక్టర్ నియోజవర్గ ఎమ్మెల్యే అటవీ శాఖ ఉన్నత అధికారులు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు. వీరి




కుటుంబాలను.ఆదుకోవాలని కొమరం భీం ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం పెచ్చరు లు చెంచు గిరిజలలను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే అని. కొరుతుంది ఈ కార్యక్రమంలో నక్కంటి. ఈటీడీఏ ప్రెసిడెంట్. కుడుముల చిన్నోడు చెవుల గుండయ్య. పోతయ్య. వీరయ్య చెవుల మల్లికార్జున. బసవయ్య చెవుల నాగమయ్య..చిన్న బీదయ్య ,చెవుల నాగమయ్య. చెంచు గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు....

# అందరి సహకారంతోనే అభివృద్ధి

**క్రిష్ణగిరి సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్)** మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులతోపాటు గ్రామ ప్రజలందరి సహకారంతోనే మండల అభివృద్ధి సాధ్యమవుతుందని ఇన్చార్జ్ ఎంపీడీవో రామస్వామి తెలిపారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో మండల ఉపాధ్యక్షురాలు సుశీల ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో మండలంలోని ఆయా శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన సమగ్ర కార్యాచరణ ప్రణాళికను వివరించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎంపీడీవో రామస్వామి మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు ప్రభావంతో వర్షాలు అధికంగా కురుస్తున్నాయని ఇందువల్ల మురికి కాలువలు, కుంటలలో వర్షపు నీరు చేరి పారిశుద్ధ్య లోపం ఏర్పడి అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. మండలంలో కోయిలకొండ గ్రామానికి వెళ్లే దారిలో వంతెన నిర్మాణానికి కోటి రూపాయలు, బోయబొంతి రాళ్ల గ్రామంలో సచివాలయం నిర్మాణానికి 32 లక్షల



రూపాయలు మంజూరయ్యాయని పిఆర్ ఏఈ జాకీర్ హుస్సేన్ తెలిపారు. అదేవిధంగా 1.20 లక్షలతో తొగర్చేడు నుండి క్రిష్ణగిరికి వెళ్ళే క్రాస్ రోడ్డు వరకు 1.50 లక్షలతో టి.గోకులపాడు నుండి కోడుమూరు క్రాస్ రోడ్డు వరకు బిటి రోడ్డు నిర్మాణాలు పూర్తి కావచ్చాయని ఆయన తెలిపారు. విద్యుత్ ఏఈ మద్దిలేటి మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు ఎవ్వరు విద్యుత్ తీగలను, స్తంభాలను తాకవద్దని సూచించారు. అదేవిధంగా సోలార్ విద్యుత్ పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మండలంలోని రైతులు తమ పంటలకు నానో యూరియాను వినియోగించుకోవాలని వ్యవసాయ అధికారి మహేంద్ర సూచించారు. మండలంలో ఉల్లి రైతులతో పాటు అధిక వర్షాలతో టమోటా, పత్తి తదితర పంటలు సాగు చేస్తున్న రైతులు గిట్టుబాటు ధరలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,క్రిష్ణగిరి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని బోయ బొంతిరాళ్ళ గ్రామ సర్పంచ్ జె. రవిమోహన్ అధికారులను కోరారు. మండలంలో డెంగీ కేసు నమోదు కావడంతో ఎరుకల చెరువు జి. మల్లాపురం గ్రామాల్లో డోన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి రాజశేఖర్ రెడ్డి డిప్యూటీ ఎంపీడీవో కిషోర్ కుమార్ గ్రామాల్లో పర్యటించి పారిశుద్ధ్య పనులను చేపట్టారు. గ్రామాల్లో తాగునీటి కొళాయిలు లీకేజీలు కాకుండా చూసుకోవాలని,దోమలు ప్రబలకుండా ఫాగింగ్, బ్లీచింగ్ పౌడర్ చల్లి పారిశుధ్య పనులపై స్పెషల్ డ్రైవ్ చేయాలని ఇన్చార్జి ఎంపీడీవో రామస్వామి, డిప్యూటీ ఎంపీడీవో కిషోర్ కుమార్ లు గ్రామ కార్యదర్శులను ఆదేశించారు.

# కోటిలింగాల సత్రం ఆశయాలు నెరవేరే ఈ విధంగా నూతన పాలవర్గం పనిచేయాలి



– సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు





**రాజమహేంద్రవరం సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** ఎంతో ఘన చరిత్ర కలిగిన కోటిలింగాల సత్రం స్థాపించిన పెద్దల ఆశయాలు నెరవేరే విధంగా పేద విద్యార్థులకు ఉపయోగపడేలా వేద పాఠశాల నిర్మాణానికి సహకారం అంద చేస్తానని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు( వాసు) హామీ ఇచ్చారు. కుటమి ప్రభుత్వం హిందూ దేవాలయాల అభివృద్ధికి, ఆస్తుల పరిరక్షణకు కట్టుబడి ఉందన్నారు. స్థానిక శ్రీ పందిరి మహాదేవుడు సత్రం నూతన పాలకమండలి సభ్యులు చేత ఆలయ ఈవో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకార మహెూత్సవం శనివారం సత్రం ఆవరణలో టిడిపి నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా రాజమండ్రి నగరంలోని దేవాలయ, ధర్మదాయ శాఖల కమిటీలు నియామకం జరుగుతుందన్నారు. ఇంతవరకు ఆరు కమిటీల నియామకం పూర్తిచేశామని, మరో ఏడు కమిటీలు త్వరలో నియామకం జరుగుతుందన్నారు. 1976 లో ఉదాత్తంగా స్థాపించిన ఈ కోటిలింగాల సత్రం ఎంతో పేరు కలిగినదని, నూతన పాలకవర్గం సత్రం అభివృద్ధికి, పేద విద్యార్థుల సంక్షేమానికి బాధ్యతతో పనిచేయాలని , ప్రభుత్వానికి ప్రజా ప్రతినిధులకు మంచి పేరు తేవాలని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 14 నెలల కాలంలో రాజమండ్రి నగరంలో సుమారు రూ. 170 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని ఆయన అన్నారు. రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలో తమ కూటమి విజయదుందుభి సాధించడం ఖాయమన్నారు. కుటమి ప్రభుత్వం మహిళా పక్షపాతని, నగరంలో మహిళల సంరక్షణ కోసం ఎన్నో చర్యలు తీసుకున్నామన్నారు. నగరంలో బ్లేడ్ బ్యాచ్లు గంజాయి బ్యాచ్ లను 100 శాతం నియంత్రించామని ఆయన తెలిపారు. ప్రధాని మోడీ ఇటీవల జివిస్టి పన్నులను సరళీకరించడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు లాభపడుతున్నారని అన్నారు. శ్రీ కోటిలింగాల సత్రం నూతన పాలకవర్గం చైర్మన్ గా నియమితులైన రెడ్డి మణి మాట్లాడుతూ సుమారు 40 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక సేవలందిస్తూ కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఎంతో ఘనచరిత్ర కలిగిన కోటిలింగాల సత్రం పాలకవర్గం చైర్మన్ గా నియమించిన కుటమి ప్రభుత్వ అధిష్టానానికి సీఎం చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాశీ తర్వాత దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన కోటిలింగాల సత్రం అభివృద్ధికి, వేద పాఠశాల విద్యార్థుల సంక్షేమానికి పాలకవర్గం బాధ్యతగా నెరవేస్తామని ఆయన అన్నారు. అలాగే టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ మాట్లాడారు. నూతన పాలకవర్గాన్ని మిత్రులు, అభిమానులు, కూటమి నాయకులు పెద్ద ఎత్తున పూలమాలతో ఘనంగా సత్కరించి తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులు వీరే శ్రీ కోటిలింగాల పందిరి మహాదేవుడు సత్రం నూతన పాలకమండలి చైర్మన్ గా రెడ్డి మణేశ్వరరావు, డైరెక్టర్లు గా గొర్రెల రమణి ,తుళ్ళి పద్మావతి, తాడి దుర్గ ప్రసాదు, కాకరాల పవన్ కుమార్ శర్మ, సలాది ఆనంద్, గంట పార్వతి, యందం ఇందిర, నల్లంశెట్టి వీరబాబు, గండే బత్తులరామకృష్ణ ప్రమాణస్వీకారం చేశారు.




# అతివృష్టి కారణంగా దేవనకొండ మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి

నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు పరిహారంగా చెల్లించాలి..

సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు రైతులతో ధర్నా..

**దేవనకొండ సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు పరిహారంగా చెల్లించాలని ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు వై.కండప్ప,సీపీఐ మండల కార్యదర్శి ఎమ్.నరసరావు లు డిమాండ్ చేశారు.శనివారం సిపిఐ ఆధ్వర్యంలో రైతులతో కలిసి దేవనకొండ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మండలంలో కురిసిన అధిక వర్షాల కారణంగా రైతులు పూర్తిస్థాయిలో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు వేలకు వేలు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి ఉల్లి, పత్తి,కందులు, ఆముదము, టమోటా తదితర పంటలు సాగు చేస్తే అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం కలిగిందన్నారు.దాదాపు ఒక ఎకరాకు 60వేల నుండి 90 వేల వరకు పెట్టుబడులు పెట్టి వ్యవసాయం చేసిన రైతులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల పంట పొలాలను వ్యవసాయ అధికారులు,రెవెన్యూ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి వారిని ఆదుకోవాలని కోరారు.మండల రైతాంగం అధిక వర్షాల కారణంగా పంటలు పూర్తిగా నష్టపోయారని ప్రతి రైతుకు పరిహారంగా ఎకరాకు 50 వేల రూపాయలు చెల్లించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ,రైతు సంఘం నాయకులు హరిశ్చంద్ర, కృష్ణ,వీరంజి, రవి,అనుమప్ప,వీరస్వామి,కోమేష్, భాస్కర్,మాబాష,రషీద్,రంగడు, శ్రీనివాసులు,కోదండ,రంగస్వామి, రఫీ,దుబ్బన్న,తదితరులు పాల్గొన్నారు.

# చిలకలగడ్డలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం...?





**అనంతగిరిసెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** మండలంలో చిలకల గెడ్డ పంచాయతీలో ఆరోగ్యం, అభివృద్ధి మరియు సమానత్వానికి పోషకాహారం మూలస్తంభం. మెరుగైన ఆరోగ్య ఫలితాల కోసం దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని కొనసాగిస్తూ, మాతా శిశు సంక్షేమ శాఖ చిలకలగెడ్డ సెక్టార్ ,అనంతగిరి మండలం.చిలకలగడ్డ సెక్టార్ పరిధిలో సెక్టర్ సూపర్వైజర్ సిహెచ్ లక్ష్మీ లావణ్య ఆధ్వర్యంలో 8వ పోషణ మహ్ కార్యక్రమాన్ని శనివారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అథిదిగా అనంతగిరి ఐసిడిఎస్ సిడిపిఓ ఎన్.సుగుణ హాజరయ్యారు, ఆమె మాట్లాడుతూ స్థూలకాయం నివారణకు చక్కెర,నూనె అదుపులో వాడుకోవాలని, పిల్లలు పెంపకంలో పోషణ తాగు చర్యలు తీసుకోవలేనని, మగవారు ప్రధాన పాత్ర పోషించాలని, ప్రీస్కూల్ పిల్లల కొరకు ఆధార్ కార్డు చేయించి అపార్ ఐడి చేయించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో సెక్టార్ కి సంబంధించిన అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు హాజరయ్యారు

# యువత చెడు వ్యసనాలకు చెడు అలవాట్లకు బానిసకారాదు

బిజెపి మండల అధ్యక్షుడు సంపరి శివకుమార్



**కొయ్యూరు అల్లూరి జిల్లా సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** యువత చెడు వ్యసనాలకు చెడు అలవాట్లకు బానిస కాకుండా సత్ప్రవర్తనతో ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు సంపరి శివకుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని పెదమాకవరం గ్రామంలో ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన సేవా పక్షోత్సవాల్లో భాగంగా శివకుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులు యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బ్రహ్మలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ యువత చదువుతోపాటు ఆటపాటల్లో రాణించాలన్నారు. 16 నుండి 25 సంవత్సరాల మధ్య యువత ఏ అలవాట్లను అలవర్చుకుంటారో వారి భవిష్యత్తు దానిపైనే ఆధారపడి ఉంటుందన్నారు. చెడు అలవాట్లకు వ్యసనాలకు దూరంగా ఉండాలని తల్లిదండ్రుల పట్ల గౌరవం భక్తి భావం పెద్దలపట్ల వినయ విధేయతలు కలిగి ఉండాలని సూచించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ యువతను ఉత్తేజపరిచే విధంగా వారిలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు వాలీబాల్ కిట్ ను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాడేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మచ్చులు మంగాతల్లి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ధన్యంరాజు పద్మరాజు(నాని), ఆర్ఎస్ఎస్ ఖండ కార్యకారిణి డివిడి ప్రసాద్, మాజీ సర్పంచ్ అప్పలకొండ తదితర పలువురు పాల్గొన్నారు.

# అనకాపల్లి జిల్లా పోలీసు వారి సారథ్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు స్టడీ మెటీరియల్ పంపిణీ






**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండలంలో గల పెద్ద జగ్గంపేట గ్రామంలో ఇటీవల జరిగిన తలుపులమ్మ తల్లి పండగ సందర్భంగా ఏర్పాటైన కమిటీ పెద్దలు సర్పంచ్ జీవీ రెడ్డి సోమన్న దొర అడిగర్ల భాస్కరరావు తో పాటు గ్రామ పెద్దల సమక్షంలో పండగ సందర్భంగా ఎటువంటి అసంఘిక కార్యక్రమాలు జరగకుండా పోలీసులు సూచనలు పాటిస్తూ పండగను విజయవంతంగా నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా నర్సీపట్నం డి.ఎస్.పి శ్రీనివాసరావు నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ ఆదేశాల మేరకు కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా నాతవరం పోలీసులు మరియు గ్రామ పెద్దల సహకారంతో గ్రామ యువతకు త్వరలో జరగబోయే వివిధ పోటీ పరీక్షలు ఆర్ ఆర్ బి గ్రూప్ డి గ్రూప్-3 గ్రూప్-2 ఇండియన్ ఆర్మీ ఇండియన్ నేవీ పోలీస్ కానిస్టేబుల్ సబ్ ఇన్స్పెక్టర్ సెంట్రల్ గవర్నమెంట్ టీచర్ జాబ్స్కు సంబంధించిన స్టడీ మెటీరియల్ ను పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థినీ విద్యార్థులకు శనివారం అందించారు నాతవరం పోలీస్ స్టేషన్ తరఫున పి కిషోర్ ని నాతవరం మండలంలో కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా నూతనముగా ఏర్పాటు చేసి న మొబైల్ లైబ్రరీ కి ఇన్చార్జిగా నియమించడం జరిగింది ఇకపై మండలంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థిని విద్యార్థులకు బుక్స్ కొరకు ఆయన్ని సంప్రదించి ప్రతివారం మెంబర్షిప్ కార్డు ద్వారా పుస్తకాలు వినియోగించు కోవచ్చు అన్ని పోటీ పరీక్షలకు సంబంధించిన స్టడీ మెటీరియల్ నాతవరం పోలీస్ స్టేషన్ హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉన్నాయి ఈ కార్యక్రమంలో గునుపూడి సర్పంచ్ సూర్యనారాయణ వేమల సూరిబాబు పరదేశి కే త్రినాథ్ సామాజిక కార్యకర్తలు నాతవరం యువత తదితరులు పాల్గొన్నారు

# ఇల్లాలి ఆరోగ్యం., ఇంటింటా సౌభాగ్యం.

పొగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ సుమలత వెల్లడి.





**ఆలమూరు,సెప్టెంబర్ 27(అఖండ భూమి న్యూస్):** ఆడబిడ్డల ఆరోగ్యాన్ని పరిరక్షించుకుని ఇంటింటా సౌభాగ్యాన్ని పెంపొందించుకోవాలని కొత్తపేట ఎడిషనల్ డీఎంహెచ్ఓ ఎం.సుమలత అన్నారు. మండలలోని సూర్యారావుపేట, బడుగువానిలంక గ్రామాల్లో పెదపళ్ల, చొప్పెల్ల పీహెచ్సీ వైద్యాధికారులు డి.సాయికిశోర్, ఎన్.లక్ష్మీ స్నేహలత ఆధ్వర్యంలో జరిగిన స్వస్థ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని శనివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యారోగ్య, ఆశ సిబ్బంది చిన్నారులకు టీకాలను వేశారు. గర్భిణులు, బాలింతలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. మహిళల ఆరోగ్య రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వస్థ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్లు టిఎన్వి నాగలక్ష్మి,, బి.వరలక్ష్మీ, వై.అరుంధతి పర్యవేక్షణలో అంగన్వాడీ కార్యకర్తలు పారా స్వచ్ఛంద సంస్థ సహకారంతో తయారు చేసిన పౌష్టికాహార వంటకాలను గర్భిణులకు, బాలింతలుకు పంపిణీ చేశారు. వైద్యాధికారులు కె.భాగ్యశ్రీ, బి.అనంత రామకృష్ణ పాల్గొన్నారు.

**మహిళల ఆరోగ్య రక్షణకు చర్యలు**

మహిళల ఆరోగ్య సంరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, పౌష్టికాహార ఆవశ్యకతను ఎంఎల్హెచ్పీలు సీహెచ్.మౌనిక, బి,స్వప్న, ఏఎన్ఎంలు వి,సీతమ్మ, కె.రాణి వివరించారు. అనంతరం బడుగువానిలంక, సూర్యారావుపేటలో కూటమి నేతల సహకారంతో గర్భిణులకు సీమంతాలు నిర్వహించి పసుపు, కుంకుమ, నూతన వస్త్రాలను అందజేశారు. సీహెచ్ఓ ఎంఎస్ఎన్ రెడ్డి, ఎంపీహెచ్ఈఓ కె.జ్యోతికుమార్, హెచ్ఈలు ఏవివి,రాజా, బి.సూర్యనారాయణ, సూపర్వైజర్లు పి,శివప్రసాద్, ఎం.శ్రీనివాసరావు, ఆర్,బాలామణి, హెల్త్ అసిస్టెంట్లు వి.సుబ్బారావు, ఆర్.నాగేశ్వరరావు, గ్రామ అశ, అంగన్వాడీ, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

మండల కన్వీనర్ విజయ్ భాస్కర్ గౌడ్



**దేవనకొండ సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** దేవనకొండ నందు రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు బత్తిన లక్ష్మన్న షాపు నందు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ ,మాజీ జెడ్పిటిసి ఉచిరప్ప రాజశేఖర్ గౌడ్, కాకర్ల శాంత కుమార్ శ్రీనివాసులు నాయుడు, దస్తగిరి నాయుడు, శివన్న తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వాలు రేషన్ కార్డ్ పైన పైన ముఖ్యమంత్రి మరియు సంబంధిత మంత్రుల ఫోటోలు ఉండేవి పాత విధానానికి స్వస్తి పలికి ప్రభుత్వం యొక్క రాజముద్రతో కుటుంబ యజమాని ఫోటో ముద్రించి వాటితోపాటు కుటుంబ సభ్యుల వివరాలు క్యూఆర్ కోడ్ కూడా ఉండి స్మార్ట్ కార్డ్ సైజులో వివరాలు నమోదు చేయడం వలన చాలా బాగుందని తెలియజేయడం జరిగింది.

## జనార్ధన స్వామిని దర్శించుకున్న ట్రాన్స్కో ఏడి ఈఈ శ్రీధర్.



**ఆలమూరు, సెప్టెంబర్ 27(అఖండ భూమి న్యూస్):** ఆలమూరులో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామివారిని శనివారం మండపేట ట్రాన్స్కో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ శ్రీధర్ దర్శించుకున్నారు. ముందుగా ఆయనకు ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు తో పాటు ఆలయ ట్రస్ట్ సభ్యులు ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఏ డి ఈఈ శ్రీధర్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనకు వేద పండితులు ఖండవల్లి ప్రభాకరాచార్యులు వేద ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం, బొబ్బా రాంబాబు, చిన్నం సుబ్బలక్ష్మి, అయినవిల్లి శ్రీనివాస్, దార దుర్గ భవాని, కట్ట శ్రీనివాస్, కొప్పాడి జై బాబు, సబ్బవరపు రావమ్మ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం పీఎం జన్మన్ ఇళ్లకు ఇస్తామన్నా రూ. 1లక్ష ఇవ్వాలి.

-బీజేపీ అల్లూరి జిల్లా కార్యదర్శి, స్వాభి రామచంద్ర



**అరకువాలీ, సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం పీఎం జన్మన్ ఇళ్ల లబ్ధిదారులకు ఇస్తామన్నా రూ. 1లక్ష రూపాయలు త్వరిత గతిన ఇవ్వాలని బిజెపి అల్లూరి జిల్లా కార్యదర్శి రామ చంద్ర అన్నారు. లబ్ధిదారులతొ మాట్లాడిన ఆయన ఇప్పటికే ఇల్లు నిర్మించు కోవాలనే తపన తొ తమకు ఇస్తున్న రూ.2,39వేలు చాలదాని చాలా మంది లబ్ధిదారులు అప్పులు చేసి ఆందోళనలో ఉన్న సమయం లొ రాష్ట్ర ప్రభుత్వం రూ. 1లక్ష అదనంగా ఇస్తా మనడంతొలబ్ధిదారులు చాలా సంతోషించరన్నారు. కాని రూ.1లక్ష ఇవ్వడంలో చాలా ఆలస్యం అవుతుంది అని త్వరగా వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్ చర్యలు తీసుకోవాలి అన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు బ్యాంకు రుణాలపై అవగాహన సదస్సు పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని





**చిలకలూరిపేట సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** స్థానిక పురపాలక సంఘంలోని మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలు నందు.ప్రధానమంత్రి ఆత్మ నిర్భర్ మరియు మెప్మా, ఆంధ్ర ప్రదేశ్ వారి ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు, వీధి విక్రయదారులకు పీఎం స్వానిధి ద్వారా 15,000 రూపాయల నుండి 50,000 రూపాయల వరకూ రుణములు మంజూరు చేయటకు.రుణ గ్రహీతలకు అవగాహన, కొరకు శనివారం నాడు మెప్మా సి.ఎం.ఎం. అరిఫా సుల్తానా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లోక కళ్యాణ రుణ మేళా, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పాల్గొన్నారు,మున్సిపల్ కమిషనర్ పీ శ్రీహరిబాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో విధి విక్రయదారులు, బ్యాంకుల ప్రతినిధులు మెప్మా రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు. ముందుగా కమిషనర్ పీ . శ్రీ హరిబాబు మాట్లాడుతూ దేశంలో సామాన్య ప్రజలకు మెరుగైన జీవితాన్ని అందించడానికి కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందనీ. ఈ క్రమంలోనే, కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి స్వానిధి యోజనను ప్రారంభించింది. ఇది వీధి వ్యాపారుల కోసం చిన్న మొత్తంలో అదించే రుణ పథకం,దీని ద్వారా ప్రజలు సులభంగా తమ వ్యాపారాన్ని ప్రారంభించి మెరుగైన జీవితాన్ని గడపవచ్చు. ఈ పథకం కింద, లబ్ధిదారులకు గతంలో ఎటువంటి భద్రత/హామీ లేకుండా రూ.80,000 వరకు రుణం ఇవ్వబడింది. దీనిని ఇప్పుడు రూ.90,000కి పెంచారు. దీంతో పాటు, ప్రభుత్వం ఇప్పుడు ఈ పథకాన్ని మార్చి 31, 2030 వరకు పొడిగించింది.

**రుణం మూడు విడతలలో...**

స్వానిధి యోజన కింద రుణం మూడు విడతలలో అందుబాటులో ఉంటుందనీ. కొత్త నిబంధనల ప్రకారం: మొదటి విడత: రూ.15,000 (గతంలో రూ.10,000) రెండో విడత: రూ.25,000 (గతంలో రూ.20,000) మూడో విడత: రూ.50,000 (మార్పు లేదు) మొత్తం రూ.90,000 రుణం పొందడానికి, లబ్ధిదారులు మొదటి, రెండో విడతల రుణాన్ని పూర్తిగా తిరిగి చెల్లించాలి. మొదటి విడత రూ.15,000 తిరిగి చెల్లించిన తర్వాత రెండో విడత రూ.25,000 అందుబాటులోకి వస్తుంది. అలాగే, రెండో విడత చెల్లించిన తర్వాత మూడో విడత రూ.50,000 అందుబాటులోకి వస్తుందనీ. పట్టణ పేదరిక నిర్మూలనలో భాగంగా, ముఖ్యంగా వీధి వ్యాపారుల ఆర్థిక సాధికారత కోసం మెప్మా ఈ పథకాన్ని అమలు చేయడంలో , లబ్ధిదారులను గుర్తించడంలో, రుణ మంజూరు ప్రక్రియలో సహాయం చేయడంలో, మరియు పథక ప్రయోజనాలు అర్హులైన వారికి చేరేలా చూడటంలో కీలక పాత్ర పోషిస్తుందని , కాబట్టి ఈ పథకం చిరు వ్యాపారులకు ఉపయోగ పడుతుందని వారు అవగాహన కల్పించారు,. మెప్మా సి. ఏం. ఏం. అరిఫా సుల్తానా మాట్లాడుతూ ప్రధానమంత్రి స్వానిధి యోజన పథకం ప్రధానంగా వీధి వ్యాపారుల కోసం రూపొందించబడింది. ఉదాహరణకు కూరగాయలు, పండ్లు, స్నాక్స్, బట్టలు, లేదా ఇతర చిన్న వస్తువులు అమ్మే వ్యాపారులు వారి వ్యాపారాన్ని విస్తరించడానికి, కొత్త స్టాక్ కొనుగోలు చేయడానికి లేదా రోజువారీ వ్యాపార అవసరాలను తీర్చడానికి ఉపయోగపడుతుందనీ ఆర్థిక ఇబ్బందులు ఉన్న చిరు వ్యాపారులు తమ వ్యాపారాన్ని విస్తరించడానికి ఎలాంటి హామీ లేని ఈ రుణం ఉపయోగపడుతుందనీ , పాన్ కార్డు ఉంటే చాలనీ రుణ గ్రహీతలకు వివరించారు,ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ బయట వడ్డీ వ్యాపారులు దగ్గర తీసుకునే అప్పుల వలన వ్యాపారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అందువలన బ్యాంకులో రుణాలు తీసుకోవడం వలన తక్కువ వడ్డీ, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు ఇలా అనేక రకమైన ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. రుణాలు తీసుకొని సకాలంలో కట్టడం వలన సివిల్ స్కోరు పెరిగి ఎక్కువ రుణం పొందే అవకాశం ఉంది. బయట వడ్డీ వ్యాపారుల వల్ల వచ్చే ఇబ్బందులు చాలా ఉన్నాయి కావున వ్యాపారులు బ్యాంకులో తీసుకోవడం అనేక రకమైన ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు.త్వరలో శాసన సభ్యులు వారు బ్యాంకు మేనేజర్లతో సమావేశమై టిడ్కో గృహాలు మరియు చిరు వ్యాపారులకు ఎక్కువ ప్రయోజనాలు కలిగేలా మాట్లాడుతారని, చిరు వ్యాపారులు వ్యాపార అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న అవకాశాలను ప్రతి ఒక్కరు అవగాహన చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని చిరు వ్యాపారులను కోరారు.అదే విధముగా రుణాలు మంజూరు చేసే బ్యాంకు ప్రతినిధులు చిరు వ్యాపారులను ప్రోత్సహించాలని కోరారు.అనంతరం రుణాలు మంజూరైన లబ్ధి దారులకు పత్రాలను అందజేశారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ జాలాది సుబ్బారావు.విధి విక్రయదారుల సంఘం అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ మారు బోయిన శ్రీనివాసరావు. ఆంజనేయాలు. బ్యాంకు ప్రతినిధులు, మెప్మా సిబ్బంది. మెప్మా రీసెర్చ్ పర్సన్ లు రుణ గ్రహీతలు పాల్గొన్నారు

## దేవాదాయ భూముల అక్రమణలను తొలగించండి.

అక్రమ కట్టడాలను తక్షణమే తొలగించాలి.

దేవరాపల్లి తహసీల్దార్ లక్ష్మీదేవికి స్థానికులు పిర్యాదు.



**దేవరాపల్లి, సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా,మండల కేంద్రం దేవరాపల్లిలో దేవాదాయ భూముల్లో అక్రమణలను తొలగించాలని స్థానిక తహసీల్దార్ పి.లక్ష్మీదేవికి స్థానికులు పిర్యాదు చేశారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గ్రామానికి చెందిన చొక్కాకుల రమణ శనివారం లిఖిత పూర్వకంగా పిర్యాదు చేశారు.దేవరాపల్లి ప్రజల ఆరాధ్య దైవం శ్రీ ఉమామహేశ్వరీ దేవి ఆలయానికి సంబంధించిన దేవాదాయ ధర్మదాయ శాఖకు చెందిన స్థలాన్ని కొందరు దర్జాగా అక్రమంచి, ఇష్టానుషారం నిర్మాణాలు చేపడుతున్నారని తహసీల్దార్ కు వివరించారు. కోట్లాది రూపాయలు విలువ చేసే స్థలం అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని తహసీల్దారు ఇచ్చిన పిర్యాదులో కోరారు. ఇక్కడి దేవాదాయ స్థలంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని హైకోర్టు స్టే ఉన్నప్పటికీ పట్టించుకోకుండా అక్రమంచి యదేచ్ఛగా కట్టడాలు చేపడుతున్నారన్నారు. ఉమామహేశ్వరి దేవి కి సంబంధించి ఎండో మెంటు ల్యాండ్ ఆక్రమణ లకు గురవుతున్న ఎండోమెంట్ అధికారులు స్పందించకపోవడం వలన ప్రజలలో అనేక అనుమానాలక తావిస్తుందని, దేవి ఆలయానికి రావలసినటువంటి ఆదాయం పక్కదారి పడుతుందని, తక్షణమే ఎండోమెంట్ అధికారులు స్పందించి బహిరంగ వేలం పాటల ద్వారా ఉమామహేశ్వరి దేవి ఆలయానికి ఆదాయం చేకూరుస్తే ప్రజలకు ఎటువంటి అబ్జెక్షన్స్ ఉండవని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ, మండల బాధ్యులు కోరుపోలు శ్రీను,గంగవసం సంతోష్ పాల్గొన్నారు.

# ఇంటర్ చదువు తుండగా "తనుజా"కు పెళ్లైంది.

పాప,బాబు పుట్టారు.

అంతలోనే భర్త రోడ్డు ప్రమాదంలో మృతి.

ఇన్ని కష్టాల్లో ఉపాధ్యాయ ఉద్యోగం ఎలా సాధించింది..?

ఇదో అత్యంత అరుదైన సక్సెస్ స్టోరీ




**ఆలమూరు, సెప్టెంబర్ 27(అఖండ భూమి న్యూస్):** ఇంటర్ చదువుతున్న అమ్మాయిని చదువు మాన్పించి ఓ రైతుకి ఇచ్చి వివాహం చేసారు. పాప,బాబు పుట్టారు. ఆ తర్వాత విధి ఆ కుటుంబాన్ని వెంటాడింది.ఆ అమ్మాయి భర్త రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.ఇవన్నీ మూడు సంవత్సరాలలో వేగంగా జరిగిపోయాయి. పల్లెటూరిలో ఎవరైనా అయితే ఏమి చేస్తారు..? ఇంట్లో కూర్చుని కుమిలిపోతూ ఆ పిల్లలతో దిగులుగా జీవితాన్ని నెట్టుకొస్తారు. కాని ఈ అమ్మాయి అలా చేయలేదు.వెక్కిరించిన విధిని ఎదిరించింది...పోరాడింది.మళ్ళీ చదువు మొదలు పెట్టింది. ఏకంగా ప్రభుత్వ ఉపాధ్యాయ కొలువును సాధించింది. అత్యంత అరుదైన విజయ గాథగా కీర్తికెక్కింది.తనలాంటి ఎందరికో ఆదర్శంగా నిలిచింది. ఆ వివరాలు మీరూ తెలయసుకోండి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామానికి చెందిన పోతుల తనుజా సత్యవేణి స్వప్న ఏడో తరగతి వరకు ఆ గ్రామ యుపి స్కూల్లో చదివింది. పదో తరగతి వరకూ చెముడులంక జడ్పీ హైస్కూల్లో చదివి 530 మార్కులతో స్కూల్ టాపర్ గా నిలిచింది. ఆ తర్వాత మండపేట ఆదిత్య కళాశాలలో ఇంటర్మీడియట్ చేరింది. తండ్రి వెంకటేశ్వరరావు సైకిల్ పై కూరగాయలు అమ్ముతుంటారు.రెక్కల కష్టంతో కుటుంబాన్ని పోషిస్తున్నారు. అయితే ఇంటర్మీడియట్ చదువుతుండగనే కుటుంబ పెద్దలంతా కలిసి దగ్గర సంబంధమని పెళ్లి ప్రతిపాదన తీసుకొచ్చారు. ఆ అమ్మాయి ఇంకా చదువుతానని చెప్పినప్పటికీ చదివితే ఉద్యోగం వచ్చే అవకాశాలు లేవని కడియం మండలం కడియపుసావరంకు చెందిన రైతు తోట శ్రీనివాస్ తో 2012లో వివాహం చేశారు. 2013లో పాప పుట్టింది.. 2014లో బాబు పుట్టాడు. అంతా సజావుగానే సాగిపోతుందని అనుకున్న సమయంలో ఆ బాబు ఐదు నెలల వయసులో ఉండగా తనుజా భర్త శ్రీనివాస్ కడియంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. అంతే ఆ కుటుంబంలో అంధకారం నెలకొంది. తల్లి దండ్రులు వెంకటేశ్వరరావు,శ్రీదేవి పిల్లలతో పాటు తనుజాను ఇంటికి తీసుకువచ్చి అక్కున చేర్చుకున్నారు. మళ్ళీ పెద్దలు పెళ్లి ప్రతిపాదన తీసుకొచ్చారు.అయితే ఈసారి కుటుంబ పెద్దలు నచ్చచెప్పినప్పటికీ తనుజా అంగీకరించలేదు.కడియం మండలం దుళ్ల అమరావతి స్కూల్లో టీచర్ గా చేరింది.తనుజా పెద్దనాన్న కుమారుడైన ఆ స్కూలు ప్రిన్సిపాల్ పోతుల సుబ్రహ్మణ్య చంద్రమోహన్ ప్రోత్సాహంతో రావులపాలెం శ్రీ సత్యసాయి కళాశాలలో ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ డిప్లమో కోర్స్ పూర్తి చేసింది. 2018 డీఎస్సీ పరీక్షలకు హాజరైంది. కాని అదృష్టం కలిసి రాక రెండు మార్కుల తేడాతో ఉద్యోగ అవకాశం కోల్పోయింది. అయినప్పటికీ పట్టు వదలకుండా ఓ పక్కన కాన్వెంట్లో పనిచేస్తూ పిల్లలను చదివించుకుంటూ ప్రైవేట్ గా నన్నయ్య యూనివర్సిటీలో డిగ్రీ బీఎస్సీ పూర్తి చేసింది. అలాగే అంబేద్కర్ యూనివర్సిటీలో ఎమ్మెస్సీ కూడా ప్రైవేట్ గానే ఉత్తీర్ణత సాధించింది. 2025 డిఎస్సికి మాత్రం పక్కా ప్రణాళికతో చదివి సత్తా చాటింది. సెకండరీ గ్రేడ్ టీచర్ విభాగంలో 84 మార్కులతో 132వ ర్యాంకు సాధించింది. ముక్కుపచ్చలారని చిన్నారుల ఆలనాపాలనా ఓ పక్క చూసుకుంటూ.. మరో పక్క ప్రవేటు ఉద్యోగం చేస్తూనే కష్టపడి చదివి ఉద్యోగం సాధించడం ఎంత కష్టమో మాటల్లో చెప్పలేము. కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చుని ఈ అమ్మాయి సమాజానికి చాటి చెప్పింది. లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి ఖరీదైన స్కూల్స్, కళాశాలలో చదివిస్తే ఉద్యోగాలు లేవని చింతించే వారికి దిక్సూచిగా తనూజా నిలిచింది.

## హుకుంపేటలో అరణ్యగర్జన మహాసభ భారీ ఎత్తున పాల్గొన్న గిరిజనులు



జీవో 13.51.3. తక్షణమే రద్దు చేయాలి...

హైడ్రో పవర్ ప్రాజెక్టు మాకు వద్దు...

ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు...



**అల్లూరి జిల్లా అనంతగిరి హుకుంపేట సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** ఆదివాసులను జల సమాధి చేసే మెట్రో పవర్ ప్రాజెక్టులను తక్షణమే రద్దు చేయాలి అల్లూరి జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో హుకుంపేట మండలంలో అరణ్య గర్జన సభలో రాష్ట్ర సిపిఎం ముఖ్య కార్యదర్శి వి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర కూటమి ప్రభుత్వాలు ఆదాని నవయుగ సంస్థలకు కుమ్మక్కై హైడ్రో పవర్ ప్రాజెక్టులను నిర్మించడానికి ఏర్పాటు చేసి ఆదివాసులను జల సమాధి చేసేందుకు కార్పొరేట్ కంపెనీలకు ధర దత్తం చేసి గిరిజన ప్రాంతాలను మనుగడ లేకుండా చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నారని ఆయన కార్పొరేట్ సంస్థలకు ఆగ్రహం వ్యక్తం చేశారు, అలాగే అల్లూరి జిల్లా అనంతగిరి, హుకుంపేట మండలాలలో భారీ ఎత్తున వేలాది సంఖ్యలో ఆదివాసీ గిరిజనులు పాల్గున్నారు,బూర్జ, మజ్జి వలస, గ్రామంలో తక్షణమే హైడ్రో పవర్ ప్రాజెక్టు కూటమి ప్రభుత్వము నిలిపివేయాలని గిరిజనులు డిమాండ్ చేస్తారు, అలాగే హుకుంపేట మండలంలో అరణ్య మహా గర్జన సభలో జీవో నెంబర్ 51.12.3. రద్దు చేయాలని సిపిఎం పార్టీ నాయకులు అల్లూరి జిల్లా ఆదివాసి గిరిజనులు సభలో పాల్గొని జయంతం చేసి వెంటనే రద్దుచేలనే పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో అధ్యక్షత శ్రీ కృష్ణారావు, ముఖ్య అతిథి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి అప్పల నరస, అనంతగిరి జెడ్పిటిసి డి గంగరాజు, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పి బాల దేవ్, జై భారత్ నేషనల్ పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు బి చంటిబాబు, ఆదివాసి పరిరక్షణ సమితి అనంతగిరి మండల అధ్యక్షులు సోమల స్వామి, హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక కన్వీనర్ మజ్జి సురేష్, మాజీ సర్పంచ్ సివేరి కొండలరావు, అనంతగిరి మండలం టోకూరు పంచాయతీ సర్పంచ్ కిల్లో మోస్య, సర్పంచ్ సోమేల రూతు, సోమేల నాగులు, సర్పంచ్ పాడి రమేష్, తదితర నాయకులు వార్డు సభ్యులు పీసా కమిటీలు అరణ్య మహా గర్జన లో 51.12.3. రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## శ్రీ గిరి కొండపై కొలువుదీరిన అమ్మ వార్లకు,కాత్యాయని అలంకారం,















**శ్రీశైలం సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలందసరా నవరాత్రి మహోత్సవాలలో చేయబడుతున్న నవదుర్గ అలంకారాలలో భాగంగా శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తిని కాత్యాయని స్వరూపంలో అలంకరింపజేయడం జరుగుతుంది. నవదుర్గలలో ఆరవ రూపమైన ఈ దేవి చతుర్భుజాలను కలిగి ఉండి, కుడివైపున అభయ హస్తాన్ని, వరదముద్రను, ఎడమవైపున పద్మాన్ని, ఖడ్గాన్ని ధరించి ఉంటుంది. కాత్యాయనిదేవిని ఆరాధించడం వల్ల రోగ, శోక, భయాలను తొలగించుకోవచ్చునని చెప్పబడింది. ఇంకా శ్రీ కృష్ణుని భర్తగా పొందేందుకు గోపికలు ఈ అమ్మవారినే పూజించారట. కాత్యాయని ఆరాధన వల్ల జన్మజన్మల పాపాలన్నీ కూడా హరింపబడుతాయంటారు. ఈ ఉత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు నిర్వహిస్తున్న వాహనసేవలలో భాగంగా హంసవాహనసేవ జరిపించబడుతుంది. ఈ వాహనసేవలో శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరింపజేసి, హంస వాహనంపై వేంచేబు చేయించి పూజాదికాలు చేయబడుతాయి,,.

# పచ్చని పంటపొలాలు జోలికొస్తే తిరుగుబాటు.



గర్జించిన అరణ్య గర్జన ఏజెన్సీ ఆదివాసీ గిరిజనం.

జల సమాధి చేస్తుంటే చూస్తూ ఊరుకునేది లేదు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు.





**హుకుంపేట/అనంతగిరి, సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** ఆదివాసుల బతుకుల జోలికొస్తే ప్రభుత్వానికి గుణపాఠం తప్పదనీ హెచ్చరించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు. అరకులోయ నియోజకవర్గం హుకుంపేట మండలం బూర్జ గ్రామపంచాయతీ మజ్జివలస గ్రామాల్లో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాని గిరిజనులు తీవ్రంగా వ్యతిరేక పోరాటం చేస్తున్నారు. మజ్జివలస గ్రామంలో శనివారం ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పరిరక్షణ సమితి అధ్యక్షతన పార్వతీపురం మన్యం జిల్లా, అల్లూరి గిరిజనులు సుమారు 6 మండలాల ఆదివాసులు వ్యతిరేక అరణ్య గర్జన మహాసభ ధర్నా ర్యాలీ నిరసన రాస్తారోకో చేశారు. ఈ పోరాటం సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి.వి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అమరావతిలో మనగొంతు వినిపించాలనీ. ఆదివాసుల అనుమతి లేకుండా 1 సెంటు భూమి కూడా తీసుకోరనీ...పచ్చని అడవులు హరిత వనం తయారు చేస్తామని గిరిజనులను జల సమాధి చేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు...ప్రభుత్వ నిలకడగలేకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు....ప్రజల అనుమతితోనే నిర్మాణం చెయ్యాలనీ.మీరు ఇచ్చే 1,2 రూపాయలు కోసం చెట్లు పుట్టలు నాశనం చేస్తారా..అని?...ప్రజల గర్జన ప్రజల గోస ప్రభుత్వనికి వినబడాలని ఆయన తెలిపారు.అడవితల్లి బాట కాదు అదాని బాట..అని. ప్రజల విలువ ప్రభుత్వానికి తెలియదనీ...ప్రజలను ముంచటానికి అదానీ నవయుగ సంస్థ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం చేస్తున్నారనీ....పచ్చని అడవితల్లిని పచ్చని పంటపొలాలను నాశనం చెయ్యటానికి ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల అనుమతి లేకుండా పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం చేస్తున్నారని...యువతకు ఉద్యోగం కోసం జీఓ నెంబర్ 3 పునరుద్ధరణ చెయ్యాలని నేను ప్రశ్నిస్తున్నానని ఆయన తెలిపారు....ఎవరి అనుమతితో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం చేస్తారని....అటవీ సంరక్షణ చట్టం అమలు చెయ్యరనీ...అటవీ గిరిజన చట్టాలను కనుమరుగు చేస్తున్నారనీ వారు తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి అప్పలనరస మాట్లాడుతూ... అడవి తల్లి దేవతను ముట్టుకుంటే బాణాలు పెట్టీ తగలాలనీ, ఉద్యోగాలు ఇస్తామని మోసం చేస్తారనీ. ఇది ఎవ్వరు నమ్మకూడదని తెలిపారు. పవన్ కళ్యాణ్ గిరిజన ప్రాంతాల్లో పర్యటించి గిరిజనులు భూములు ప్రైవేట్ వ్యక్తులు కట్టబెట్టారని అన్నారు. అదానీ, నవయుగ కంపెనీలు గ్రామలో వస్తె తర్మికోటలని ప్రభుత్వనికి హెచ్చరించారు. చివరి వరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. దొంగ చాటుగా డ్రోన్ కెమెరాతో సర్వే చేసి గిరిజన ప్రజలకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి జడ్పిటిసి గంగరాజు,బస్కి పంచాయితీ సర్పంచ్ వార్డ్ మెంబర్లు,లోతేరు పంచాయితీ సర్పంచ్ వార్డ్ మెంబర్లు. బూర్జ పంచాయతీ పరిరక్షణ కమిటీ కన్వీనర్%శ్రీ% మజ్జి సురేష్ కుమార్, సర్పంచ్ మోత్తి, ఎంపీటీసీ మజ్జి హరి, సూపర్ సర్పంచ్ బొంజు బాబు, మండల కార్యదర్శి లక్ష్మణరావు, వెంగడ పంచాయితీ మాజీ సర్పంచ్ కొండలరావు, వైస్ సర్పంచ్ లక్ష్మి పరశురాం, మజ్జి కృష్ణంరాజు మజ్జి రామకృష్ణ, మాజీ సురేష్ కుమార్, విజయ్ కుమార్, మజ్జి భాస్కరరావు, బుజ పంచాయితీ వార్డు మెంబర్లు, మహిళలు, వాలసి, సిపిఎం నాయకులు. ఆదివాసి గిరిజన సంఘం నాయకులు. పంచాయతీ గ్రామ ప్రజలు, వేంకట పంచాయితీ గ్రామ ప్రజలు, యువతి యువకులు నిరుద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# మన్యం వారి పాలెంలో అంగరంగ వైభవంగా బోనాల పండగ





దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి బోనాలు

సమర్పించిన 108 మంది కన్యలు

కనుల పండగగా జరిగిన బోనాల ఉత్సవం

**జగ్గంపేట, సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** దేవీ నవరాత్రులు పురస్కరించుకుని క జగ్గంపేట మండలం, మన్యం వారి పాలెం గ్రామంలో శరన్నవరాత్రులు పురస్కరించుకుని పై వీధి రామాలయం వద్ద ఉన్న దుర్గా భవాని ఆలయ ఏడవ వార్షికోత్సవ సందర్భంగా అమ్మవారికి 108 మంది కన్యలు బోనాలు సమర్పించారు. గత ఏడు సంవత్సరముల నుండి ఈ గ్రామంలో దేవీ నవరాత్రులలో అమ్మవారికి బోనాలు సమర్పించడం ఆచారంగా వస్తుందని భక్తులు తెలియజేశారు. అధిక సంఖ్యలో 108 మంది కన్యలతో పాటు మహిళలు అమ్మవారి బోనాలు తలపై ఎత్తుకుని గ్రామం అంతా తిరిగి దుర్గ భవాని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ గ్రామములో అమ్మవారికి బోనాలు సమర్పించడం వలన కోరిన కోరికల సిద్ధిస్తాయని, పిల్లలు లేని వారికి పిల్లలు పుడతారని, వివాహం కాని వారికి వివాహం అవుతుందని, సమస్యలు ఉన్నవారికి సమస్యలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ప్రతి సంవత్సరం దేవీ నవరాత్రులలో ఈ బోనాల పండగ అంగరంగ వైభవంగా మన్యం వారి పాలెం గ్రామంలో జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు బోనాలు ఎత్తుకుని కనకదుర్గ అమ్మవారి కి సమర్పించారు. మన్యవారిపాలెం గ్రామం ప్రజలంతా పాల్గొని కనుల పండగగా ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్క గ్రామాల భక్తులు కూడా వచ్చి పాల్గొన్నారు.

# జగ్గంపేటలో ధన సత్తమ్మకు బోనాలు సమర్పించిన మహిళలు

గుడి వద్ద కిల్లి రవికుమార్ జ్ఞాపకార్థం వారి

కుమారుడు కిల్లి భవాని శంకర్ భాగ్యలక్ష్మి దంపతులు

నిర్మించిన వాటర్ ట్యాంకును ప్రారంభించిన టిడిపి

రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ అప్పలరాజు

**జగ్గంపేట సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట శెట్టి బలిజిపేట శివారు పంట పొలాల్లో వెలసి ఉన్న శ్రీ ధన సత్తమ్మ అమ్మవారికి వందలాది మంది మహిళలు బోనాలు సమర్పించారు. ముందుగా శెట్టిబలిజిపేటలోని రామకోవిల వద్ద వేంచేసి ఉన్న దేవి మండపం వద్ద మహిళలు పూజలు నిర్వహించి అక్కడ నుండి బోనాలు నెత్తిన పెట్టుకుని అమ్మవారి పూనకాలతో నాట్యాలు చేసుకుంటూ ధన సత్తమ్మ అమ్మవారి ఆలయం వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద భక్తులకు త్రాగునీరు అందించేందుకు జగ్గంపేట కు చెందిన కీర్తిశేషులు కిల్లి రవికుమార్ జ్ఞాపకార్థం వారి కుమారుడు కిల్లి భవాని శంకర్ భాగ్యలక్ష్మీ



దంపతులు ఏర్పాటుచేసిన మంచినీటి ట్యాంకును రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి వాటర్ ట్యాంక్ ప్రారంభించారు. సందర్భంగా ఎస్వీఎస్ మాట్లాడుతూ పచ్చని పంట పొలాల మధ్య రైతులు జగ్గంపేట ప్రజలు ధన సత్తమ్మ అమ్మవారి ఆలయం నిర్మించాలని ఈరోజు దసరా నవరాత్రుల పురస్కరించుకుని అమ్మవారికి మహిళలు బోనాలు సమర్పించారని ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం మంచినీ ట్యాంకు కిల్లి భవాని శంకర్ వారి తండ్రి



పేరిట నిర్మించారని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో ఆలయాన్ని మరింత అభివృద్ధి కి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వైభోగుల కొండబాబు యాదవ్, జగ్గంపేట పంచాయతీ సెక్రెటరీ శివ, రీసు రమణ, గొర్రెల వీరబాబు, వాన శెట్టి తాతాజీ , సిమ్మ ముత్యాలు, వానశెట్టి గురయ్య, కొప్పు అర్జున్, కాకినాడ శ్రీను, వైభోగుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ ఏపీ 2024 ఎన్నికల సమయంలో కూటమి నాయకులు



**సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** గ్రామీణ వైద్యుల కు ఇచ్చిన హామీని నమ్మి గ్రామీణ వైద్యులు గ్రామాలలో పట్టణాలలో కూటమి ప్రభుత్వం వలన కలుగు ప్రయోజనాలు అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేస్తూ గడపగడపకి వెళ్లి ప్రజలను మద్దతు తెలుపవలసిందిగా కోరడం జరిగింది గ్రామీణ వైద్యుల మీద ఉన్న నమ్మకం ప్రేమ అభిమానం తో ప్రజలు కూటమి ప్రభుత్వం ఏర్పడడానికి ఎన్నికల్లో ఘనవిజయం సాధించడానికి గ్రామీణ వైద్యులు సహాయ సహకారాలు అందించిన విషయం కూటమి ప్రభుత్వానికి తెలిసిన విషయమే ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి



నేటి వరకు మంత్రులను శాసనసభ్యులను ఉపముఖ్యమంత్రి వర్యుల ను ఐటీ మరియు విద్య శాఖ మంత్రివర్యులు ను ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు ను అధికారులను అనేక సందర్భాలలో కూటమి నాయకులు ను శాసనసభ్యులు ను గ్రామీణ వైద్యులకు ఇచ్చిన హామీని నెరవేర్చవలసిందిగా కొండి శెట్టి సురేష్ బాబు బి ఆర్ ఆంజనేయులు కోరటం జరిగింది కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుండి నేటి వరకు వినతి పత్రాలు ఇస్తూ విన్నవించడం జరిగింది ఒక్క జాతీయ ఆర్ఎంపి పి.ఎం.పి సంఘాల సమైక్య అధ్యక్షులు కొండి శెట్టి సురేష్ బాబు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఏపీ అధ్యక్షులు బిఆర్ ఆంజనేయులు రాష్ట్ర జిల్లా నాయకులు సభ్యుల కొరకు నిరంతరం గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరించవలసిందిగా అనేక సందర్భాల్లో కోరడం జరిగింది ఆధారాలతో సహా ఈ విషయాన్ని చెప్పగలం కొన్ని సంఘాలు ఫెడరేషన్ నాయకులు రిజిస్టర్ కానీ జేఏసీ నాయకులు సంఘాల మధ్య విభేదాలు సృష్టిస్తూ నాయకుల మధ్య సభ్యుల మధ్య విభేదాలను సృష్టిస్తూ సభ్యుల నుండి సంఘాల నుండి దౌర్జన్యంగా బెదిరించి చేతకాని హామీలు ఇస్తూ రాజధానికి ఉదయం వస్తే సాయంత్రానికి తిరుగు ప్రయాణం పెట్టే నాయకులు గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కారం చేస్తున్నాం అని చెప్పి సభ్యుల నుండి సంఘాల నుండి చందాలు వసూలు చేసి సభలో సమావేశాలు ఏర్పాటు చేసి ఒక దంపుడు ఉపన్యాసాలు అమలు కానీ హామీలను ఇస్తూ సాయంత్రానికి తిరుగు ప్రయాణం పెట్టే నాయకులు వలన సభ్యులకు ఎలాంటి ఉపయోగం ఉండదు గ్రామీణ వైద్యుల సమస్య ఎలాంటి పరిష్కారానికి నోచుకోదు అని తెలియజేస్తూ గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం జాతీయ ఆర్ ఏం పీ పి ఎం పి సంఘాల సమైక్య అధ్యక్షులు కొండి శెట్టి సురేష్ బాబు ఫెడరేషన్ నాయకులు బిఆర్ ఆంజనేయులు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఏపీ అధ్యక్షులు రాష్ట్ర జిల్లా నాయకులు మాత్రమే గ్రామీణ వైద్యుల సమస్య ల కొరకు నిరంతరం పనిచేయు చున్నాము అని ఆర్ ఏం పీ పి ఎం పి సంఘాల సభ్యులు నాయకులు అభినందిస్తున్నారు నేడు అసెంబ్లీ సమావేశాలలో గద్దె రామ్మోహన్ రావు శాసనసభ్యులు తూర్పు నియోజకవర్గం విజయవాడ అసెంబ్లీలో గ్రామీణ వైద్యుల సమస్యల గురించి వివరిస్తూ గ్రామీణ వైద్యుల సమస్యలు వివరంగా తెలియ చేస్తూ ప్రశ్నించడం జరిగింది గ్రామీణ వైద్యుల అందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని విజయవాడ కార్యాలయంలో ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది

# ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరిన్ని ఉపాధి అవకాశాలు

అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభోత్సవంలో

ప్రభుత్వ విప్ బీర్ల వెల్లడి....

**ఆలేరు సెప్టెంబర్ 27.(అఖండభూమి న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు పట్టణ కేంద్రంలోని పారిశ్రామిక శిక్షణ కేంద్రం (ఐటిఐ) కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను శనివారం నాడు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా సెంటర్ ను ప్రారంభించి, సమావేశంలో పాల్గొని, అనంతరం ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శించారు. అనంతరం పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కలిసి ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని వీక్షించారు.అనంతరం బీర్ల అయిలయ్య మాట్లాడుతూ తెలంగాణ రైజింగ్ లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలతో ప్రతి ఐటిఐ కళాశాలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్



గా మార్చి, విద్యార్థులకు మంచి శిక్షణ ఇచ్చి, విద్యార్థులకు నైపుణ్య అభివృద్ధి చేసి ఉద్యోగ కల్పన లక్ష్యంగాప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతుందని చెప్పారు. ఈ కేంద్రాలకు సహకరిస్తున్న టాటా టెక్నాలజీ వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సెంటర్ ఆలేరు నియోజకవర్గ యువత, నిరుద్యోగులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆశ బాగుంది వ్యక్తం చేశారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర మహిళ అభివృద్ధి సంస్థ చైర్మన్ బండ్రు శోభారాణి, జిల్లా అదన కలెక్టర్ భాస్కరరావు, కళాశాల అధ్యాపక బృందం, టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్





**ఆలేరు సెప్టెంబర్ 27. (అఖండభూమి న్యూస్):** కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు పట్టణ కేంద్రంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ స్మారక విగ్రహానికి శనివారం నాడు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పార్టీ నాయకులతో కలిసి, పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన ప్రజల కోసం చేసిన సేవలను గుర్తు చేశారు. ఆయన ఆశయాలను అమలు చేసేందుకు రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చింతకింది మురళి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, నాయకులు ఎంఎస్ విజయకుమార్, నీలం పద్మ వెంకటస్వామి, బిజని భాస్కర్, వెల్ల నవీన్, మోతే తిరుపతి, మల్లెల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు...

## హత్య ఘటన స్థలం పరిశీలించిన ఎస్పి నర్సింహా ఐపిఎస్

హంతకులను త్వరగా పట్టుకోవాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు.



**సూర్యాపేట, సెప్టెంబర్ 27,(అఖండ బూమి న్యూస్):** సూర్యాపేట జిల్లా కేంద్రంలో కేసారం రోడ్డులో శుక్రవారం రాత్రి జరిగిన హత్య ఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. అక్కడ స్థానికులతో మాట్లాడినారు, హత్య సంఘటన వివరాలు గురించి డిఎస్పి సీఐలను అడిగి తెలుసుకున్నారు. ఆధారాలు సాక్ష్యాలు సేకరించి నిందితులను6 త్వరగా అరెస్టు చేయాలని ఆదేశించారు. పాత నేరస్తులపై ప్రత్యేక నిగా ఉంచి ఎప్పటికి అప్పుడు కౌన్సిలింగ్ నిర్వహిస్తూ ఉండాలని అన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే ఎంత వారైనా కఠినంగా చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు. హంతకులను పట్టుకోవడానికి మూడు ప్రత్యేక టీమ్స్ ఏర్పాటు చేశాం అన్నారు. ఎస్పి వెంట డి.ఎస్.పి ప్రసన్న కుమార్, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, రూరల్ ఎస్ ఐ బాలు నాయక్ ఉన్నారు.

## మదర్ డైరీ విజయంతో బిఆర్ఎస్ కు పునర్జీవనం...

**ఆలేరు సెప్టెంబర్ 27. (అఖండభూమి న్యూస్):** ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల పాడి రైతుల సహకార సంఘం మదర్ డైరీ ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టీని కంగు తినిపించి, మూడు స్థానాలకు, మూడు బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. ఈ విజయంతో బిఆర్ఎస్ పార్టీకి పునర్జీవనం లభించిందని పార్టీ శ్రేణులు అనుకుంటున్నారు. ఈ విజయ ఉత్సాహంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టి, స్థానిక సంస్థలను సైతం కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు....

## శ్రీరామ కాలనీలో చండీ హెూమం,అన్నదానం.



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం 23వ వార్డు శ్రీరామ కాలనీ కమిటీ వారు దుర్గాదేవిని ప్రతిష్టించి దేవి శరన్నవరాత్రులను ఘనంగా జరుపుకుంటున్నారు. శనివారం రోజు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చండీ వేద పండితుడు సంపత్ శర్మ శ్రీరామ కాలనీ కమిటీ భక్తులతో చండి హెూమం చేయించి భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కాలనీ వాసులకు, కమిటీ సభ్యులకు కాలనీ కమిటీ అధ్యక్షుడు యాదగిరి గౌడ్, గంగాధర్ లు ధన్యవాదాలు తెలిపారు.

## జంబి హనుమాన్ ఆలయ ప్రాంగణంలో మున్సిపల్ బతుకమ్మ..

-ఆడి పాడిన వందల మంది ఆడపడుచులు..

-సంబరాల్లో పాల్గొని స్టెప్పులేసిన వినయ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం జంబి హనుమాన్ ఆలయ ప్రాంగణంలో మున్సిపల్ కమిషనర్ రాజు ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఏర్పాటు చేశారు. ఈ వేడుకలకు సుమారు 1500 మంది ఆడపడుచులు విచ్చేసి వేడుకలను విజయవంతం చేశారు. బతుకమ్మ వేడుకలకు ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి హాజరై మున్సిపల్ కమిషనర్ రాజు, ఆడపడుచులతో కలిసి బతకమ్మ స్టెప్పులు వేశారు. పట్టణంలోని మహిళలు తీరొక్క పూలను పేర్చి జంబి హనుమాన్ ఆలయానికి తీసుకొచ్చి ఆడి పాడారు. బతుకమ్మ వేడుకలలో చక్కటి ప్రతిభ కనబరిచిన మూడు మహిళా సంఘాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ రెడ్డి మహిళా గ్రూప్ లకు అందజేశారు. జంబి హనుమాన్ ఆలయ ఆవరణలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, జంబి హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, మున్సిపల్ మాజీ చైర్మన్ పండిత్ పవన్, డైరెక్టర్లు దొండి రమణ, నాయకులు జిమ్మి రవి, రాజు భాయ్, భూపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన వేరుశనగ, పత్తి పంటలు

రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి...







**వెల్దుర్తి సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో శనివారం రాత్రి కురిసిన వర్షాలకు లక్ష్మీనగరం, రామళ్లకోట, ఎస్ . బోయినపల్లి, డింగు దొడ్డి, గోవర్ధనగిరి గ్రామాలలో పత్తి పంట, వేరుశనగ పంటలు నీట మునిగాయి. గత ఆరు రోజుల నుండి ఎడాపెడా కురుస్తున్న కొరశాలకు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే శనివారం రాత్రి కురిసిన వర్షాలకు మాత్రం పత్తి పంటలు, వేరుశనగ పంటలు, పసుపు పంటలు, కంది పంటల రైతులు ఆవేదనకు గురి అయ్యారు. దీంతో రైతులు వేసిన పంటలు తిరిగి రాకపోగా వేసిన పంటలకు ఖర్చులు కూలీలు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వేరుశనగ, పత్తి పంట, పసుపు పంట, కంది పంటల రైతులను ఆదుకోవాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## ఉత్తమ అవార్డు..



**వెల్దుర్తి సెప్టెంబర్ 26 (అఖండ భూమి న్యూస్) :** వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ గ్రామానికి చెందిన అవార్డు గ్రహీత ఎం ఖాజా బెగ్ ప్రశంస పత్రాలు మెమొంటోలు అందుకున్నారు. శనివారం సంబంధిత ఉన్నతాధికారుల చేతల మీదుగా అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మాట్లాడుతూ. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎం. ఖాజా బేగ్, ప్రధానోపాధ్యాయులు , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రామలింగయ్య పల్లి, తుగ్గలి మండలము కర్నూలు జిల్లా గారికి మ్యాజిక్ బుక్ ఆఫ్ ఇండియా, ఫరిదాబాద్, హర్యానా సంస్థ వారు"సేవా రత్న" అవార్డు ను ప్రధానం చేసారు. అవార్డు గ్రహీతను ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, కుటుంబ సభ్యులు, మిత్రులు అభినందించారు.

## అర్థాంతరంగా నిలిచిపోయిన వాటర్ ట్యాంక్

పట్టించుకోని అధికారులు.. పాలకులు.



**వెల్దుర్తి సెప్టెంబర్ 27 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామపంచాయతీ మజరా పిక్కిలివాని పల్లె గ్రామంలో మంచినీళ్ల వాటర్ ట్యాంక్ అర్థాంతరంగా నిలిచిపోయినట్లు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పద్మనాభం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో వాటర్ ట్యాంక్ నిర్మించేందుకు లక్షల్లో నిధులు వెచ్చించి అసంపూర్ణంగా మంచినీళ్ల ట్యాంకును అర్థాంతరంగా వైసిపి నాయకులు నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే మంచినీళ్ల ట్యాంకు గ్రామానికి లేకపోవడంతో తాగునీరు, పశువులకు నీరు తెచ్చుకోవడానికి గ్రామంలో ఎన్నో ఇబ్బందులు పడుతున్నప్పటికీ వైసీపీ ప్రభుత్వంలో పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామ ప్రజలు మీడియాకు తెలిపారు. గ్రామంలో కుళాయిలు, సీసీ రోడ్లు, మురుగు కాలువలు లేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. గ్రామంలో ఏళ్ల తరబడి కష్టాలు ఎదుర్కొంటున్న మా గ్రామంలో మాత్రం కనీస మౌలిక వసతులు లేకపోవడం విడ్డూరమని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా టిడిపి ప్రభుత్వంలో అధికారులు ప్రజాప్రతినిధులు చొరవలు తీసుకుని పిక్కిలివాని పల్లెలో మంచినీళ్ల ట్యాంకును పూర్తి చేయించి గ్రామ ప్రజల కష్టాలు తీర్చాలని గ్రామస్తులు ప్ర

## ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్







**ఆలేరు సెప్టెంబర్ 27. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆత్మకూరు ఎం మండలంలోని పల్లెపహాడ్ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం లో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు గ్రామ ప్రజలు డప్పు చప్పుళ్ళ, కోలాటాల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి నూతన గృహప్రవేశ



కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. గృహ ప్రవేశం చేసి, ఇంట్లో ప్రత్యేక పూజలు చేసి, పాలు పొంగించారు. ఇచ్చిన మాట ప్రకారం పట్టుబట్టలతో పాటు యటాను ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని పేదవాడి సొంతింటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టి, పేదవారికి సొంతింటి కలను నిజం చేస్తుందని అన్నారు. త్వరలో రెండో విడత ఇందిరమ్మ లబ్ధిదారుల జాబితాను ప్రకటించి, వారి కళలను సైతం నిజం చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గృహప్రవేశ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

